# మిసిమి


మాస పత్రిక

సెప్టెంబర్ - 2001



వెల రూ. 8/-

## చిత్రకారుని గురించి



**జాన్‌సింగర్ సార్జెంట్**
**(1856-1925)**

జాన్ సింగర్ సార్జెంట్ ఎడ్వర్డ్ యుగానికి చెందిన, మనుష్యుల బొమ్మలను రచించేవారిలో అత్యంతంగా ప్రసిద్ధిగాంచినవాడు. ఫ్లొరెన్స్‌లో పుట్టిన ఇతడు తన బాల్యంలో అనేక ఐరోపా నగరాలకు ప్రయాణం చేయవలసివచ్చింది. కళాధ్యయనం పారిస్‌లోగావించాడు. తనదైన ఒక వాస్తవిక, సాంప్రదాయిక శైలిని వికసింపచేశాడు. అంతేకాదు, ఇతని చిత్రాలలో ముద్రవాద (impressionism) ఛాయలు కనిపిస్తూ ఉంటాయి. అతని చిత్రాలలోని అతి సరళ ధారాళత, అద్భుత సునిశతలు అతనికి అమెరికా, ఇంగ్లాండ్‌లలో అనన్యఖ్యాతిని ఆర్జించి పెట్టాయి.

మనుష్యుల బొమ్మల చిత్రణంలో అతనిలోని ఓ విధమైన భ్రమలు వీడి పోవడంతో, సార్జెంట్ బోష్టన్ నగర కుడ్యాలను, పై కప్పులను అలంకరించే కుడ్య చిత్రాల మీద, పై కప్పు చిత్రాలమీద దృష్టిని సారించాడు. అతడు విపరీతంగా యాత్రలు సలిపాడు. అనేక స్థల, బొమ్మల చిత్రాలను తైల, జల వర్ణాలలో చిత్రించాడు. నలుగురితో అట్టే కలిసేవాడుకాడు, బాగా బిడియస్తుడు. అతడు ముగ్ధమనోహరుడు, కాని పెళ్ళి చేసుకోలేదు. కుటుంబానికి, స్నేహితులకి అంకితమైపోయాడు.

## ముఖ చిత్రం : లింధమ్ సోదరీమణులు

దీనిలో మోడల్స్‌గా కూచున్నవారు గౌరవనీయ పెర్సీ లింధమ్ కూతుళ్ళు. దీనిని లండన్ బెల్‌గ్రేవ్ స్క్వేర్‌లో గల తన భవనంలో చిత్రించాడు. ఆ ముగ్గురు సోదరీమణులు వాళ్ళ ప్రతిభకు, సౌందర్యానికి ప్రసిద్ధులు. ఈ చిత్రాన్ని రాయల్ అకాడమీలో ప్రదర్శించినప్పుడు ఎడ్వర్డ్ VII ఇలా అన్నాడు "The Three Graces". బొమ్మల అమరికలో సార్జెంట్ నైపుణ్యం అవగతమవుతుంది.

మూడవ అట్టపై రోజారమణి చిత్రం కూడా సార్జెంట్‌చే చిత్రించబడింది.

# మిసిమి

**"All that we are is the product of what we have thought" is "We are what we think." - Dammapada.**

సంపుటి 13 సెప్టెంబర్ 2001 సంచిక 9

వ్యవస్థాపక సంపాదకుడు : డాక్టర్ రవీంద్రనాథ్ ఆలపాటి

## విషయ సూచిక

వేమన - కీ॥ శే॥ డా॥ కె. బి. కృష్ణ

వ్యంగ్యవైభవం జాన్ గాల్స్‌వర్దీ - బి.వి. రామిరెడ్డి

వస్తువిలువల నుంచి సంబంధాల అనుబంధంలోకి! - నాగసూరి వేణుగోపాల్

సంస్కృతుల సంఘర్షణ?! - వి. అశ్వినికుమార్

హిందీ సాహిత్యంలో స్త్రీవాద ప్రకంపనలు - జి. మనోజ

రూపకళల్లో నగ్నత - అశ్లీలత - కొండిపర్తి శేషగిరిరావు

కన్యాశుల్కము - డా॥ యు. ఏ. నరసింహమూర్తి

మంత్రి మినిస్టర్‌లు ఎలా వచ్చారు? - డా॥ జానమద్ది హనుమచ్ఛాస్త్రి

విడిప్రతి రూ. 8/- వార్షిక చందా రూ. 100/- విదేశీయులకు $ 20

ముఖచిత్రం : లింధమ్ సోదరీమణులు

Printed & Published by BAPANNA ALAPATI at Kala Jyothi Process Ltd., 1-1-60/5, R.T.C. 'X' Roads, Musheerabad, Hyd - 20. Ph. 7645536

E-mail : misimieditor@rediffmail.com

సంపాదకుడు : అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి

# KNOW YOURSELF BETTER

## A test to check your personality traits and a chance to know your behaviour patterns

QUITE some time ago, the Class x students, were taken to a wonderful place named *Dhyan Ashram* near Joka, for value orientation with the beginning of our new session. We stayed there for three days and gathered a lot of information which will surely help us to improve ourselves and also the society we live in. But can we ever improve ourselves unless we know ourselves properly? Knowing ourselves doesn't imply the way we look at our surroundings, the place we live in or the school where we study in,but the way we behave.

We were accompanied by Sister Gertude Rose, Sister Sushila and Mrs Rita Banerjee who had designed a test to help us know our behaviour patterns better. I thought, "let's help the readers of *Voices* to know themselves better also" and so here is the set of questions. See how much you score.

Instructions:- **Be totally honest**

Use the '5' point scale given below to mark how you would react in a given situation - (5) Always (4) Often (3) Sometimes (2) Rarely (1) Never.

After finishing that make separate groups I, II, III, IV and V and name them as Turtle, Shark, Teddy, Fox and Owl.

Now under Group I (Turtle), place nos. 9, 10, 15, 16, 21.
Under Group II (Shark), place nos. 1, 2, 11, 12, 22.
Under Group III (Teddy), place nos. 5, 6, 19,20, 23.
Under Group IV (Fox), place nos. 7, 8, 17, 18, 24.
Under Group V (Owl), place nos. 3, 4, 13,14, 25.

You resemble the behaviour pattern of the animal under whose name you have scored the maximum.

Trutle - Withdrawing    Shark - Forcing    Teddy - Supporting
Fox - Compromising    Owl - Confronting.

So, take the test and know for yourselves whether you are like the turtle, withdrawing from complicated situations; the forcing shark, who will reach its goal by any means; the delicate teddy, who would support the stronger one to benefit itself; the compromising fox, who would try to keep everyone pleased; or the confronting owl, who would never lower it's self-esteem under any circumstances.

### Know Your Behaviour Patterns

1. In a group discussion, others don't agree with you and you walk out
2. When your friends don't agree with your behaviour, you ignore them
3. You believe that kind words are worth a lot and they don't cost much
4. You like to speak gently so that there is always harmony
5. You don't hesitate to help your friends to cheat in an exam
6. In order to win your friends' affection you will obey them at all costs
7. When you cannot make your friends think the way you do, you change and think in their manner
8. You prefer to do something to solve a problem than to ignore it

*(Continued on Page No. 308)*

# వేమన

– కీ॥ శే॥ డా॥ కె.బి. కృష్ణ

'వేమన - ఒక భౌతికవాది' అను వ్యాసాన్ని మరుగున పడిన స్వాతంత్ర్య సమరయోధుడు, స్వతంత్ర మార్క్సిస్టు మేధావి, కుల వ్యతిరేక ప్రతిఘటనోద్యమాల చరిత్ర తొలి అధ్యయన వేత్త డా॥ కె.బి. కృష్ణ (1906-1948) అమెరికాలోని హార్వర్డు విశ్వవిద్యాలయంలో పరిశోధకుడిగా ఉన్న సమయంలో 1932లో ''స్టడీస్ ఇన్ హిందూ మెటీరియలిజమ్'' (హిందూ భౌతిక వాదంలో అధ్యయనాలు) పేరుతో రచించిన గ్రంథంలో చివరి అధ్యాయంగా రాశారు. అరవై సంవత్సరాలు పైగా వెలుగుచూడని ఈ గ్రంథాన్ని 1994లో టి. రవిచంద్ మిళింద ప్రచురణల తొలి ప్రచురణగా ప్రచురించారు. 1994 లో ఈ గ్రంథం పద్మవిభూషణ్, మహామహోపాధ్యాయ కొత్త సచ్చిదానందమూర్తి, మార్క్సిస్టు చరిత్రకారుడు ఏటుకూరు బలరామమూర్తి గార్ల ముందుమాటలతో ప్రచురించబడిన తర్వాత జాతీయ స్థాయిలో ఈ గ్రంథానికి గుర్తింపు వచ్చింది. గ్రంథాంశం చర్చనీయాంశమైంది. వివిధ ఆంధ్రాంగ్ల పత్రికలలో సమీక్షలు, సంపాదకీయాలు వెలువడ్డాయి. డా॥కె.బి. కృష్ణను అన్ని రకాల ప్రగతిశీల భావాలు కలవాళ్లు తమ ఉమ్మడి ప్రతినిధిగా భావించారు. ఆయన అముద్రిత రచనలన్నీ ప్రచురించబడాలని ఆకాంక్షించారు. సుప్రసిద్ధ మార్క్సిస్టు సాహితీ విమర్శకుడు కె.వి. రమణారెడ్డి, డా॥ కె.బి. కృష్ణను విస్మృత జాతిరత్నంగా, హిందూ మెటీరియలిజమ్ Path - finding exercise గా భావిస్తూ, ఈ గ్రంథం దేవీ ప్రసాద్ చటోపాధ్యాయ 'లోకాయత' (1959) కంటె ముందు రావలసి ఉంది. అప్పుడే దీని విలువ బాగా తెలిసేది అన్నారు. ప్రముఖ పత్రికా సంపాదకులు ఎ.బి.కె. ప్రసాద్ ''డా॥ కృష్ణ భారతీయ దర్శనాలలోని ప్రగతిశీల శక్తులకు ఏరోజుకైనా సాధికార ప్రతినిధిగా నిలబడగల్గుతాడని'' వార్త సంపాదకీయంలో ఆకాంక్షించారు. ప్రముఖ లౌకికవాద వార పత్రిక 'మెయిన్‌స్ట్రీమ్'లో సత్యశోధక్ కమ్యూనిస్టు నాయకుడు, మార్క్సిస్టు - అంబేడ్కరిస్ట్ అయిన శరద్ పాటిల్ ఇలా అన్నారు: ''నేను ప్రస్తావించిన బ్రాహ్మణేతర మూడవ ప్రత్యామ్నాయం ఐలయ్యకు చెందిన ఆంధ్ర దేశంలో ప్రారంభమైంది. డాక్టర్ కె.బి. కృష్ణ ఈ శాఖకు గురుతుల్యుడు. నేను ఈ మూడవ శాఖకు చెందిన వాణ్ణి. పూలే, అంబేద్కర్‌ల ఆలోచనాధోరణుల ప్రభావం ఈమేధావిపై లేదు. వీరు భారతీయ చరిత్రను, తత్వశాస్త్రాన్ని బ్రాహ్మణేతర మార్క్సిస్టు దృష్టి నుండి పరిశీలించారు. డా॥ కృష్ణ జీవించింది 50 ఏండ్లు మాత్రమే. ఆయన సాధించిన విజయాలు దిగ్భ్రాంతిని కలిగిస్తాయి. కొత్తగా ప్రారంభమైన దళిత - బహుజన మేధావి సమాఖ్యవారిని డా॥ కె.బి. కృష్ణ రాసిన గ్రంథాలను చదవ వలసిందిగా కోరుతున్నాను.'' అలాగే 'రాడికల్ హ్యూమనిస్టు'

(ఆంగ్ల మాస పత్రికలో సునీల్ భట్టాచార్య ''డా॥ కె. బి. కృష్ణ విశ్లేషణ మార్క్సిస్టు సామాజిక సిద్ధాంతంపై ఆధార పడిందని, మనం మార్క్సిస్టు సామాజిక సిద్ధాంతంలో ఏకీభవించినా, ఏకీభవించకపోయినా, తిరస్కరించడానికి వీలులేని చారిత్రక వాస్తవాలను కాలక్రమంలో ఆయన మనకు అందించాడు. అంతిమంగా కొన్ని నిర్ధారణలు చేశాడు. పాక్షిక దృష్టిలేని ఎవర్నయినా అవి ముగ్ధుల్ని చేస్తాయని'' అన్నారు. ఈ విధంగా అన్ని శిబిరాలకు చెందిన లౌకిక వాద భావాలు కలిగిన వారికి డా॥ కె.బి. కృష్ణ ''స్టడీస్ ఇన్ హిందు మెటీరియలిజమ్'' ప్రభావితం చేసింది.

ఆధిపత్య భావజాలాన్ని వ్యతిరేకించే ఆధునిక భావాలు కలవారిని ప్రజాకవి వేమన ఆదినుండి ఆకర్షిస్తూనే ఉన్నాడు. వేమనను అకడమిక్‌గా వెలికి తీసుకురావడంలో సి. ఆర్. రెడ్డి ''కవితత్వ తత్త్వవిచారము'' (1914) బాగా దోహద పడిందనడంలో సందేహంలేదు. ''వేమన అంటే కట్టమంచి వారికి ప్రాణం'' అన్నారు ఆవుల సాంబశివరావు. కట్టమంచి వారికే కాదు మంచి వారందరికీ వేమన అంటే ప్రాణం అని వేమ నాభిమానుల్ని చూస్తే తెలుస్తుంది. కల్లా కపటం తెలియని ప్రజాకవి, ప్రజాదార్శనికుడు వేమన. సి. ఆర్. రెడ్డి కంటే ముందు సంఘసంస్కరణ దృష్టితో 'కృష్ణాపత్రిక' (1905, ఆగస్టు 15) లో చెన్నాప్రగడ పూర్ణచంద్రరావు ''వేమన : సంఘ సంస్కరణ'' పైన ఒక వ్యాసం రాశారు. సి. ఆర్. రెడ్డి ప్రేరణతో రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మ 1928 లో ఆంధ్ర విశ్వ విద్యాలయంలో వేమనోపన్యాసాలు చేశారు. ఈ ఉపన్యాసాలలో రాళ్ళపల్లి కనబర్చింది కె.వి. రమణారెడ్డి అన్నట్టు ''ఆయనది (రాళ్ళపల్లిది) చాలా వరకు వెనక చూపే....'' తెలుగులో విప్లవ వారసత్వానికి వేమనను ప్రతినిధిని చేసింది నిస్సందేహంగా డా॥ కె. బి. కృష్ణ వేమనపై రాసిన చిరు వ్యాసమే. వేమనపై ఇది చిరు వ్యాసమే అయినా, చారిత్రక దృష్టితో చూస్తే చిరకాలం వర్ధిల్లే చిరంజీవి కె.బి. కృష్ణ వేమన వ్యాసం. వేమనలో భౌతిక వాద చింతనను చూసిన మార్క్సిస్టు పరిశోధకుల్లో డా॥ కె.బి. కృష్ణను ప్రథముడిగా చెప్పవచ్చు. అయితే ఆయనే అన్నట్టు వేమనను పూర్తి భౌతిక వాదిగా చెప్పటానికి వీలులేదు. వేమన భౌతిక వాదయినా కాకపోయినా ఆయన భావాలలో భౌతిక వాద లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రాచీన భారతదేశంలో ఆధిపత్య భావజాలానికి ప్రాతినిధ్యంవహించే బ్రాహ్మణీయ సంస్కృతిని నాటి భౌతిక వాద దార్శనికులు ప్రశ్నించిన రీతిలో మధ్యయుగంలో వేమన ప్రశ్నించాడు. ఆమేరకు కాలంచెల్లిన భావాల్ని ప్రతిఘటించడంలో వేమన భౌతిక వాద చింతనకు అతి సన్నిహితంగా వచ్చాడని కె.బి. కృష్ణ ఈ వ్యాసంలో భావించాడు. ప్రాచీన కాలం నుండి ఆధునిక యుగం వరకు బ్రాహ్మణ వాదాన్ని సైద్ధాంతిక సమస్యగానే భౌతిక వాద దార్శనికులు భావించారు. బ్రాహ్మణ వాదాన్ని సైద్ధాంతిక, సాంస్కృతిక సమస్యగానే కాకుండా,

దాని ఆర్థిక పునాదిని విశ్లేషించి చూపిన ఆధునిక భౌతికవాద దార్శనికుడు డా॥ కె.బి. కృష్ణ. అందువల్ల వేమన ప్రార్థనల్నీ, తీర్థ యాత్రల్నీ, కర్మకాండని, విగ్రహారాధనను నిరసించటం ద్వారా బ్రాహ్మణ వాదం ఆర్థిక పునాదుల్ని ప్రశ్నించ గలిగాడంటారు డా॥ కె.బి. కృష్ణ. ఆరోగ్యకరమైన నిర్మణాత్మక మార్క్సిస్టు దృష్టితో ప్రజాకవి వేమనను విశ్లేషించి ఆయనలోని విప్లవ వారసత్వాన్ని వెలికి తెచ్చాడు. కాని విప్లవ మేధావిగా ప్రఖ్యాతి వహించిన త్రిపురనేని మధు సూదనరావు తమ అమూల్యమైన నిర్మూలనాత్మక తర్కం (destructive logic)తో ప్రజాకవి వేమనను 'వ్యాపారస్తుల కవి' గా చిత్రించ గలిగారు. విప్లవ వాదుల్లోని ఈ ప్రతిషేధ దృక్పథంవల్ల భారతీయ సంస్కృతిలోని సజీవ విప్లవ వారసత్వాన్ని గుర్తించ లేక పోతున్నారు. అందువల్లే ఈ రోజు వీళ్ళకు ఎదురవుతున్న కొత్త ప్రశ్నలకు సమాధానాల్ని చెప్పలేక పోతున్నారు. స్వదేశంలోనే పరాయి వాళ్ళుగా మిగిలిపోతూ, ఎవర్నీ ప్రభావితం చేయలేక ఒంటరి వాళ్ళయి పోతున్నారు. డా॥ కె.బి. కృష్ణ పదిహేనేళ్ళకు పైగా విదేశాల్లో విద్య నభ్యసించినా, తాత్విక బలం నిండుగా ఉన్న భారతీయ సంస్కృతిని, చరిత్రను ఏ మాత్రం చిన్న చూపు లేకుండా అధ్యయనం చేసి అబ్బురపరిచే విజయాలు సాధించాడు. అదే ఆయన పరిశోధనా బలం. ఆ బలం ఎటువంటిదో చూపే వ్యాసం - వేమన.

\- సంపాదకులు

## రచనాకాలం

కొందరు వేమన గుంటూరు, కృష్ణా, నెల్లూరు జిల్లాలను ఒక శతాబ్ద కాలం పాటు పరిపాలించిన అనవేమారెడ్డి వంశానికి చెందినవాడని అంటారు. మరికొందరు అతనొక అద్వైతుడనీ, ప్రపంచాన్ని సన్యసించిన సన్యాసి అనీ అంటారు. ఇంకొందరు అతడు సన్యాసి కాడనీ, జైనుడనీ అంటారు. అతనేమైనప్పటికి సన్యాసి కాడని అతని కవిత్వమే చెబుతున్నది. అతని జన్మస్థలం కూడ ఖచ్చితంగా తెలియదు. అతడు కొండవీటికి చెందిన వాడని రాయలసీమలోని కటారుపల్లిలో అతని సమాధి ఉండడం వల్ల చెబుతున్నారు. అతని కాలాన్ని నిర్ణయించడం కూడ కష్టమే. ఈ విషయమై అనేక సూచనలున్నా ఖచ్చితమైన సమాచారం లభించలేదు. బహుశా అతడు 15వ శతాబ్దపు ప్రారంభంలో జీవించి ఉండవచ్చు. వేమన ఆంధ్రుల అత్యున్నత నీతి బోధకుడు.

అతడు ఆంధ్రభాషలో కవిత్వం వ్రాశాడు. సంస్కృత పండితులు తెలుగునే ఆంధ్రభాష అన్నారు. తెలుగుభాష మాట్లాడే ప్రజలు 24 మిలియన్ల వరకు ఉన్నాయి. ఈ ప్రజలు నివసించే ప్రదేశం మద్రాసు ఒరిస్సాల మధ్య ఉన్న తూర్పు భారతదేశం. తెలుగు భాషా సాహిత్యం తెలుగులిపిలోనే వ్రాయబడింది. ఇప్పటికీ వేమన ఆంధ్రులకు ఆరాధ్యుడే.

## భౌతికవాదం

వేమన సుప్రసిద్ధ కవి. సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఆనటి ఛాందసత్వాన్ని ఎదుర్కొన్నాడు. బ్రాహ్మణ భావజాలాన్ని హేళన చేశాడు.

ప్రార్థన, సేవల వల్ల పవిత్రత రాదు. మనకర్మలే మన పాపాలకు మూలం. దయకోసం ప్రార్థించేకంటే మన కర్మల్ని సంస్కరించు కోవడం ఉత్తమం. పాపకర్ముడికి కాశీయాత్ర కూడ ముక్తి నివ్వదు. ధూర్తులను ధ్యానం పవిత్రులను చేయలేదు. త్రివేణీ సంగమంలోనే పవిత్రత ఉందను కోవడం భ్రమ. దేవుడు జాతిని, భౌతిక ఆచ్ఛాదనల్ని పట్టించుకోడు. పుణ్యస్థలాల్లో తప్ప ఇంటిలో దేవుడు లేడనుకునే వారు మూర్ఖులు. అందుకే వాళ్ళు ప్రయాగ, కాశి, మధుర, కంచి లాంటి పుణ్యక్షేత్రాలను దర్శిస్తారు. త్యాగాలు చేయడం కన్న అన్నార్తులకు, పేదలకు అన్నదానం చేయడం ఉత్తమం. కొందరు దేహాన్ని శుష్కింపజేసుకుని సాధువులమని చెప్పుకుంటారు. హృదయాలను పవిత్రంగా ఉంచుకోరు. మూర్ఖుల త్యాగానికి ఫలితం శూన్యం.

మతం అంటే కర్మకాండకాదు. పంది కాశీకి వెళ్ళినా ఏనుగు కాలేదు. వేదాలు వల్లించినంత మాత్రాన నీచుడు సాధువు కాలేడు. ఆనందం బైటలేదు, అది ఆత్మలోనే ఉంది. అడవిలో జీవించడం, ధ్యాన ముద్రలో నించోవడం, దైవనామాల్ని బిగ్గరగా ఉచ్చరించడం, పవిత్ర స్నానం చేయడం ఛాందస లక్షణాలు. కొన్ని జంతువులు ఈ విషయాల్లో మనుషులకన్న ఉన్నతంగా ఉంటాయి. కొంగ మనిషి కన్నా నిశ్చలంగా నిలబడుతుంది. గార్దభం బిగ్గరగా అరుస్తుంది. కప్పక్షణక్షణమూ స్నానం చేస్తుంది. మరి సాధువులకీ వాటికీ తేడా యేముంది ?

విభూతి రేఖల్ని ధరించడం, రుద్రాక్షమాలల్ని అలంకరించుకోవడం బాహ్యాడంబరాలు మాత్రమే. వేదపఠనం, శాస్త్రాధ్యయనం, విభూతి రేఖలు ధరించడం లాంటివి మనిషిని సాధువుగా మార్చలేవు. రాతి విగ్రహాలకు సాష్టాంగ పడడం వ్యర్థం. దేవుడు ఆత్మ నివాసి.

నిత్య జీవితంలో ఎంతగానో ఉపయోగపడే ఎద్దుకు మేత పెట్టకుండా ఎండగట్టి, కొట్టి హింసిస్తారు. నందిని పూజిస్తారు. ఇది దగా కోరుతనం. రాతిగుళ్ళలోని దేవుళ్ళు నైవేద్యాల్ని ఆరగిస్తారా? జీవించడం కోసం బ్రతికినంతకాలం తాపత్రయ పడతారు. చనిపోయాక ఇంకా వ్యర్థ ప్రయత్నాలెందుకు? నగ్నంగా ఈ లోకంలోకి వొచ్చిన మనిషి నగ్నంగానే వెళ్ళిపోతాడు.

ఇనుపముక్క విరిగితే అతికించ వొచ్చు. ఆత్మ విరిగితే అతికించగల వారెవ్వరు? జీవితం చాలా చిన్నది. జీవితకాలం సాధించిందంతా మట్టిలో కలిసిపోయేదే. మూర్ఖుడు బతికినంతకాలం సంపదను లెక్కించు కుంటూ కులుకుతాడు. చచ్చి పోయినప్పుడు ఒక్క పైసాని కూడా వెంట తీసుకు పోలేడు. మృణ్మయమైన జీవితాన్ని మృత్యువు నించి ఎవరూ రక్షించలేరు.

వేమన పునర్జన్మ సిద్ధాంతాన్ని హేళన చేస్తాడు. అయినప్పటికి మరణం తరువాత ఆత్మ పరమాత్మలో ఐక్యమౌతుందని నమ్ముతాడు.

వేమనది కృష్ణ మిశ్రా, చార్వాకుల శైలి. వారిలాగే తన సమకాలీన బ్రాహ్మణాచారాల్నీ, బ్రాహ్మణ సంస్కృతిలోని మూఢాచారాలను విమర్శించాడు.

## ముగింపు

వేమనను గురించీ, అతని సాహిత్యాన్ని గురించీ ఖచ్చితమైన అంచనా వేసేందుకు సరైన చారిత్రిక ఆధారాలు లేవు. వేమన నివసించిన ప్రాంతపు చరిత్రకూడ పూర్తిగా తెలియడంలేదు. ఆ కాలపు ఆదర్శాలు కూడా లభ్యం కావడం లేదు. తత్ఫలితంగా తన సమకాలీన ఆలోచనాపరులతో వేమనకున్న సంబంధాలు తెలియరావడం లేదు. వేమన సాంఘిక జీవితం గురించకూడా మనకు తెలియదు. అతనెవరైనప్పటికి తన సమకాలీన దురాచారాలమీద తన నిరసనను కవిత్వం ద్వారా వ్యక్తపరిచాడు. అటువంటి నిరసన క్రొత్తదేమీ కాదు. వేమనకు ముందే తెలుగుభాషలో అలాంటి ఆలోచనా పరులున్నారు. అయితే వేమన నిరసన విలక్షణమైనది.

తనముందున్న ఆలోచనా పరులతో వేమన మరో విధంగా కూడ విభేదిస్తాడు. చార్వాకులు, ప్రబోధచంద్రోదయంలోని భౌతికవాది, తమ కాలంలోని ఛాందసత్వం మీద అనుభూతివాద ఆలోచనలతో దాడి చేశారు. వేమన భౌతిక వాదానికిగాని, అనుభూతివాదానికిగాని దిగక శుభ్రమైన ఉపయోగవాదిగానే ఉన్నాడు. అతడు తనకాలపు దురాచారాలను ఉపయోగవాద దృష్టితోనే ఎదుర్కొన్నాడు. అతని నిరసన బౌద్ధుల నిరసనలాగే గంభీరమైనది.

వేమన ప్రధానంగా సంస్కరణవాది. అతడు దేవుణ్ని, ఆత్మను నిరసించలేదు. అతను ఒప్పుకోనిదల్లా ప్రార్థన, తీర్థయాత్రలు, బలులు, విగ్రహారాధన, బాహ్యాచారాలలోని అర్థరాహిత్యాన్ని, బ్రాహ్మణులు లాభసాటిగా ఉపయోగించుకుంటున్న ఆచారాలను మాత్రమే. ఆ విధంగా బ్రాహ్మణత్వంలోని స్వార్థ పూరితమైన ఆర్థిక మూలాలను వ్యతిరేకించాడు.

వేమన తనకాలపు ప్రజల ఆలోచనాధోరణులను ఎంతవరకు ప్రభావితం చేశాడన్నది అంచనా వేయడం కష్టం. బుద్ధుడిలాగ అతనొక ఉద్యమాన్ని నిర్మించలేదు. అతని నిరసన వ్యక్తిగతమైనది. అతడు ప్రసిద్ధుడే. అయినప్పటికీ అతని నిరసన ప్రభావం చెప్పుకోదగినంతగా లేదు. ఛాందస వాద మహాసముద్ర ఘోషలో అతని ఒంటరి గొంతు మునిగిపోయింది.

# వ్యంగ్యవైభవం జాన్ గాల్స్వర్దీ

## (1932వ సంవత్సరపు నోబెల్ సాహిత్యా బహుమతి గ్రహీత)

మూలం: ఏండర్ ఆస్టర్లింగ్ అనువాదం : బి.వి. రామిరెడ్డి
(నోబెల్ కమిటీ సభ్యుడు, స్వీడిష్ అకాడెమి)

గాల్స్వర్దీ సాహిత్యాన్ని అంచనా వేస్తున్నప్పుడు అతని అఖండమైన సాహితీ సృజనకు మనం ఆశ్చర్యపోతాం. అంతనొక ఉన్నత మధ్య తరగతికి చెందిన కుటుంబంలో జన్మించాడు. హారో, ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయాల్లో న్యాయశాస్త్రం పఠించాడు. అతనెప్పుడూ న్యాయవాద వృత్తిని చేపట్టలేదు. ప్రపంచ పర్యటన చేశాడు. ఒక మిత్రురాలి ప్రోద్భలంతో రచనా కార్యక్రమానికి శ్రీకారంచుట్టాడు. అతని మొదటి రెండు కథా సంకలనాల్ని 'జాన్ సింజాన్' అనే మారుపేరుతో ప్రచురించాడు. తన ముప్పై ఏడవ ఏట నుండి స్వంత పేరుతో రచనలు సాగించాడు. 1904లో 'ది ఐలండ్ ఆఫ్ ఫారిసీస్' అనే నవలనీ, ముప్పైతొమ్మిదవ ఏట 1906లో 'దిమాన్ ఆఫ్ ప్రాపర్టీ' నవలను ప్రచురించాడు. ఈ రెండవ నవల రచనతోనే గాల్స్వర్దీ పేరు ప్రఖ్యాతులు ఇనుమడించడం ప్రారంభమయింది. దీని తరువాత అతడు రచించిన 'ది ఫర్సైట్ సాగా' అతని రచనల్లో అత్యున్నతమైనదిగా పరిగణించబడింది.

గాల్స్వర్దీ వ్యంగ్యరచన 'ది ఐలండ్ ఆఫ్ ఫారిసీస్' అతని తరువాతి రచనలన్నిటి మూల లక్షణాలకు పునాదివంటిది. ఈ రచనలో ఒక ఇంగ్లీషు మర్యాదస్తుడు ( జెంటిల్మన్) విదాశాలలో చాలాకాలం నివసించి, తనజాతి లక్షణాలైన ఆలోచనల్ని, అనుభూతుల్ని మరచిపోయి, తన బెల్జియం తిరుగుబోతు మిత్రుడి ప్రభావంతో తనజాతీయతాలక్షణాల్ని తీవ్రంగా విమర్శిస్తాడు. ఈ రచనా సమయానికిగాల్స్వర్దీ తన ప్రపంచ పర్యటన ముగించుకుని, స్వదేశానికి తిరిగివొచ్చి, తనదేశపు పెట్టుబడిదారీ, ధనస్వామ్య సంఘంమీద, బెర్నార్డ్షాలాగ, యుద్ధానికి సన్నద్ధుడయ్యాడు. అయితే ఐర్లాండు దేశస్థుడైనషా మేధస్సుకు సంబంధించిన ఆయుధాలతో బ్రిటీషు సంఘం మీద యుద్ధం ప్రకటించాడు. ఆ ప్రయత్నంలో షా ఆంగ్లేయుల అనుభూతినీ, ఊహా ప్రపంచాన్ని ఆక్రమించాడు. బ్రిటీషు పాలక వర్గానికి చెందిన వారి అహంకారం మీద గాల్స్వర్దీ తన రచనలతో దాడి చేశాడు. వారి సంకుచిత భావాల వ్యక్తిత్వం మీద అలుపెరుగని పోరాటం సాగించాడు. సాంఘిక దురాచారాలు, అన్యాయాల మీద ఎదురుతిరిగాడు.

బ్రిటిషు సంఘంలోని ఉన్నత మధ్య తరగతికి చెందిన వ్యాపారస్తులు, ఇంకా మర్యాదస్తుల స్థాయిని అందుకోలేనివారు, అందుకునే ప్రయత్నంలో సతమతమౌతున్న వారి వేపు తన రచనల్ని ఎక్కుపెట్టాడు. వారి ప్రయత్నంలో అనివార్యంగా అడ్డుపడే వ్యామోహం, స్వేచ్ఛ, సంప్రదాయం, వ్యామోహ సహజాతాలు. అతని 'ఇరేన్' పాత్ర వీరికి ప్రతినిధి . ఇరేన్ ధనవంతుడితో జీవించడానికి విముఖత చూపుతుంది. తత్ఫలితంగా సోమ్స్ఫర్సైట్స్ విషాదాత్ముడౌతాడు. తన మొదటి ఫర్సైట్స్ నవలకు అనుబంధంగా మరికొన్ని నవలల్ని వ్రాయాలని గాల్స్వర్దీ అనుకున్నాడు. అయితే పదిహేను సంవత్సరాల తరువాత ప్రపంచయుద్ధ పరిణామాల అనంతరం కాని అదిసాధ్యం కాలేదు. అప్పటికి అతని దృక్కోణంలో మార్పువచ్చింది. ఆ నవలకు అనుబంధంగా ''ఇన్ చాన్సరీ'' (1920), ''టులెట్''

బి.వి. రామిరెడ్డి, సిద్ధార్థా ఆర్ట్స్ & సైన్స్ కళాశాలలో ఆంగ్లోపన్యాసకులుగా పనిచేస్తున్నారు, విజయవాడ.

(1921), మరో రెండు కథలు వ్రాశాడు. ఆవిధంగా ''ది ఫర్సైట్ సాగా'' పూర్తయింది. దీని తరువాత గాల్స్వర్దీ ''ఎ మోడర్న్ కామెడీ'' అనే రచనాత్రయాన్ని రచించాడు. ఇది కూడ అతని ముందు నవలలాగే మూడు నవలల సమాహారం. ''దివైట్ మంకీ'' (1924), ''ది సిల్వర్ స్పూన్'' (1926), ''స్వాన్‌సాంగ్'' (1928), వీటిని కలిపే రెండు కథాంకికలు. ఈ రెండు నవలాత్రయ సంకలనాలు అతని అత్యుత్తమమైన సాహితీ సృజనకు తార్కాణాలు.

ఈ రచనలో బాహ్యంగా ఫోర్సైట్స్ అదృష్ట దురదృష్టాల సంఘర్షణలు, విషాదాంత హాస్య సంఘటనలు కనుపించినా, దాని వెనుక చారిత్రక సంఘటనల చీకటి తెరలు కనుపిస్తాయి. ప్రతి పాఠకుడు, ఈ రచనలోని ప్రధానపాత్ర సోమ్స్ తనరెండవ భార్యతో కలసి చూసే విక్టోరియారాణి ఖనన సంస్కారాన్ని, ఆమె సింహాసనాన్ని అధిష్టించిన విధానాన్ని వర్ణించే అధ్యాయాన్ని మర్చిపోలేడు. నీతులు మారాయి, జీవన విధానాలు మారిపోయాయి. మనుషులు కోతులయ్యారు. డబ్బు దేవుడిస్థానాన్ని ఆక్రమించుకుని కూర్చుంది. తనని తాను మోసం చేసుకునే డబ్బే గౌరవాన్ని పొందుతోంది. ఫర్సైట్ నవలల్లో ఈ మార్పులు, విక్టోరియా యుగంలోని అయోమయ పరిస్థితులు వర్ణించబడ్డాయి. ఈ త్రయంలోని మొదటి నవలలో ఇంగ్లాండులోని ఉన్నతవర్గంలో వచ్చిన మార్పులు, మర్యాదస్తుడి వ్యక్తిత్వంలో వొచ్చిన మార్పులు, హఠాత్తుగా వొచ్చిపడ్డ నడమంత్రపుసిరి ప్రభావం వివరించబడింది. రెండో నవలలో న్యూ ఇంగ్లండులో వొచ్చిన మార్పులు- యుద్ధ కాలంలో ఉపయోగించబడ్డ బారక్‌లు భవిష్యత్ గృహాలుగా మారిపోవడం, శూరత్వంలో వొచ్చిన మార్పులు, కొవ్వెక్కి బలిసిపోయిన వ్యాపారస్తులు, చెడిపోయిన సొసైటీ లేడీస్, పాతకాలపు ఆంటీలు, ఎదురు తిరిగే పడుచుపిల్లలు, క్లబ్బుల్లో దర్శనమిచ్చే మర్యాదస్తులు, రాజకీయ వాదులు, కళాకారులు, పిల్లలు, కుక్కలు - మొదలైన వాటి వర్ణన కనిపిస్తుంది. ఈ పరిస్థితుల, ఇన్నిరకాల మానవసమూహాల వర్ణన ఒక క్రమంలో కనిపిస్తుంది.

ఈ నవలల్లో క్రమంగా గాల్స్వర్దీ దృక్కోణం మారుతూవొచ్చింది. సంస్కృతిని తీవ్రంగా విమర్శించిన రచయిత ఎంతో ఎదిగిపోయి చివరికి సోమ్స్ వ్యక్తిత్వంమీద జాలిచూపుతాడు. 'స్వాన్ సాంగ్' నవలలో ముసలిసోమ్స్ పశ్చిమ సముద్ర తీరానగల తన పూర్వీకుల స్థలాన్ని ఒక సర్వేపటం సాయంతో వెదుకుతూ చివరికి అక్కడికి చేరుకుంటాడు. అక్కడ తన పూర్వీకుల స్థలంలోని ఒకరాతిని ఆనుకుని కూచుని ఆ ఆహ్లాదకరమైన వాతావరణంలో తన పూర్వీకుల్ని గురించీ, ఆనాటి ఇంగ్లండును గురించీ, అప్పటి సామాజిక, ప్రాకృతిక వాతావరణాన్ని గురించీ ఆలోచనాస్మృతుల్లో పడిపోతాడు.

అతనిలో ఏదో చలనం కలుగుతుంది. ఈ ఏకాంత ప్రదేశంలో, ఆహ్లాదకరమైన వాతావరణంలో తన తండ్రి, మేనమామలు, పినతండ్రులు స్వేచ్ఛగా బ్రతికి ఉంటారు. ఒక్క క్షణం అతనికి ఆత్మజ్ఞానం కలిగిన అనుభూతి కలుగుతుంది.

ఆవిధంగా సోమ్స్ గతించిన స్థిరమైన ఇంగ్లండుకు ప్రతినిధిగా కనుపిస్తాడు. 'సోమ్స్' గాల్స్వర్దీ వాస్తవిక వాదానికి ప్రతినిధి. అతనిలో మనకు ఇంగ్లాండు యొక్క స్థిరత్వాన్ని చూపిస్తాడు. ఎంతో విలువైన గత జీవిత వైభవాన్ని తన అక్షరాల్లో ప్రక్షేపిస్తాడు. ''ఫర్సైట్ సాగా' ఎపిక్ లక్షణాలున్న రచన.

గాల్స్వర్దీ రచనలన్నింటినీ ఇలా విపులంగా సమీక్షిస్తూ పోవాలంటే సమయం చాలదు. 'ది కామెడీ హౌస్' (1907), 'ఫ్రెటర్నిటీ' (1901), 'ది డార్క్ ఫ్లవర్' (1913) నవలల్లో అతని పరిపక్వత కనుపిస్తుంది. గాల్స్వర్దీ పాత్ర 'మిసెస్‌పెండైస్' స్థిరత్వానికి, సమగ్రతకు ప్రతీక. 'ఫ్రెటర్నిటీ' నవలలో దయ, విధి, అసంపూర్ణమైన సాంఘిక యోధుడిగా సామాన్యుడిచేత వేధించబడి, తనదైన మార్గాన ముందుకుసాగే పాత్రను; తనలో తనే మాట్లాడుకుంటూ, కలలుగనే ఊహాజీవి - 'మిస్టర్ స్టోన్' లాంటి పాత్రలు గాల్స్వర్దీ రచనౌన్నత్యానికి ప్రతీకలు.

విజ్ఞతకూ, న్యాయానికీ స్ఫూర్తినిచ్చే గాల్స్వర్దీ కళాత్మక రచనా విధానం తన సమకాలీన మానవ సమాజాల జీవితాన్ని, అలవాట్లని, ఆలోచనల్ని ప్రభావితం చేసింది. సాంఘిక చర్చలతో కూడిన అతని నాటకాలు చేసినపని అదే. అతని నాటకాల ప్రభావం వల్లనే ఇంగ్లండులో జైళ్ల సంస్కరణ జరిగింది. అతని నాటకాల్లో నూతన భావాలను గొప్ప దృశ్య విధానంతో మేళవిస్తాడు. 'ది ఫారెస్ట్' (1924) అనే నాటకంలో అత్యాశ బ్రిటీషు జాతి యొక్క హీరోయిజాన్ని ఎలా దోపిడీ చేసిందో చూపిస్తాడు. 'ది షో' (1925) అనే నాటకంలో రక్షణలేని వ్యక్తిత్వాన్ని వార్తా పత్రికల పిచ్చి ఎంత రాక్షసంగా చంపివేస్తుందో చూపిస్తాడు.

''లాయల్టీస్'' లో ఎదుటివాడికి లొంగడు అనేది ఎన్ని స్థాయిల్లో కుటుంబం, పట్టణం, వృత్తి, దేశం - పరీక్షింపబడేదీ వివరిస్తాడు. గాల్స్వర్దీ నాటకాలు అప్పుడప్పుడు కవితా భావుకతను కలిగిస్తాయి. 'ఎ పిజియన్' (1912), 'ఏ బిట్ ఆఫ్ లవ్ (1915) లాంటి నాటకాలు నాటకరంగం మీద విజయాన్ని సాధించలేక పోయాయి. ఏది ఏమైనప్పటికీ గాల్స్వర్దీ నాటకాలు అతని నవలలకు సరిపోలవు. అతని నాటకాలు భౌతిక, ఆధ్యాత్మికతకు అవరోధమైన బానిసత్వాన్ని వ్యతిరేకిస్తాయి. టెక్నిక్ విషయంలో టర్జనేవ్ అతని మొదటి గురువు. టర్జనేవ్ లాగా గాల్స్వర్దీలో పాఠకులలో దాక్కుని వున్న అనుభూతుల్ని పట్టుకునే సంగీతాత్మకమైన ఆకర్షణ ఉన్నది. అతని ఉదాహరింపులు, అతని ఐరనీ అతనిని ఒక ప్రత్యేక రచయితగా మిగిలిన రచయితల నుండి వేరు చేస్తాయి. అతని రచనా విధానంలో ఎన్నోరకాల ఐరనీ ఉన్నది. అతని ఐరనీ జీవితానికి స్నేహపాత్రమైనది. అందులో హృదయపు వెచ్చదనం, మానవత్వం ఉన్నాయి. అలాంటి ఐరనీని గాల్స్వర్దీ మాత్రమే తన రచనల్లో ఉపయోగించాడు. అతని ఐరనీ జీవితంలోని విషాదాంత హాస్యాన్ని ప్రశ్నిస్తుంది. ఒక్కోసారి గాల్స్వర్దీ మానవ జీవితానికి సంబంధించిన ఐరనీలో ప్రకృతిని పాలుపంచుకునేట్లు చేస్తాడు. గాలి, మేఘాలు, సువాసనలు, పక్షుల అరుపులు మొదలైన వాటిద్వారా జీవితంలోని చేదు విషాదాన్నీ, సంతోషపు తీయదనాన్నీ ఎత్తి చూపుతాడు.

సమతౌల్యం, ఐక్యత లాంటి వాటి ద్వారా గాల్స్వర్దీ తన కళా సిద్ధాంతాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. మర్యాదస్తుణ్ణి తీవ్రంగా ఎదుర్కొన్న ఈ రచయిత పాత విధానాన్ని కొత్త జీవితంతో నింపడంలో సఫలీ కృతుడయ్యాడు. మర్యాదస్తుడికుండాల్సిన లక్షణాలను వివరించిన గాల్స్వర్దీ తన కాలపు సమాజానికి సాంస్కృతిక సంపదను ప్రసాదించాడు.

అనారోగ్య కారణాలవలన గాల్స్‌వర్దీ ఈరోజు తాను అనుకున్నట్లుగా ఇక్కడికి రాలేక పోయారు; స్వయంగా నోబెల్ సాహితీ పురస్కారాన్ని అందుకో లేక పోతున్నారు. ఇప్పుడు ఈ పురస్కారాన్ని గ్రేట్ బ్రిటన్ ప్రతినిధిగా ఇక్కడకు వొచ్చిన మంత్రి వర్యులు క్లార్క్‌కెర్‌కు అందజేయవలసిందిగా స్వీడన్ దేశపు రాజుగారిని అర్థిస్తున్నాము.

ఆ సందర్భంలో కెరోలిన్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన గున్నర్ హోమ్‌గ్రెన్ ఈవిధంగా అభి భాషించారు: ''చివరికి, ఈరోజు మనం గాల్స్‌వర్దీని గౌరవిస్తున్నాం. అతని ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని; కళాత్మకమైన రచనల్ని బహుకాలంగా ప్రపంచం ఆస్వాదిస్తూ, ఆనందిస్తోంది. అతని రచనలలోని ఆదర్శవాదం, సానుభూతి, మానవత అతడిని నోబెల్‌సాహితీ పురస్కారానికి అర్హుణ్ణిచేశాయి. గాల్స్‌వర్దీ స్వయంగా వొచ్చి ఈ పురస్కారాన్ని అందుకోలేక పోతున్నందుకు మనం బాధపడుతున్నాం. ఆయన వొచ్చివుంటే ఆయన్ని ప్రత్యక్షంగా సన్మానించే అదృష్టం మనకు కలిగివుండేది. ఇప్పుడీ పురస్కారాన్ని బ్రిటీషు అమాత్యులకు అందజేయవలసిందిగా చక్రవర్తిగారిని వేడుకుంటున్నాను''!

**జీవిత చరిత్ర**

జాన్ గాల్స్‌వర్దీ (1867-1933) హారో, ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయాలలో న్యాయశాస్త్రాన్ని అభ్యసించాడు. ఇరవై ఎనిమిదేళ్ళ వయసులో ప్రపంచ పర్యటన చేశాడు. మొదట తన సంతృప్తికోసమే రచనలు చేయడం ప్రారంభించాడు. అతని మొదటి కథలు 'జాన్ సింజాన్' అనే మారుపేరుతో ప్రచురించాడు. 1904లో అతను రచించిన 'ది ఐలండ్ ఫారిసీస్' ను తన మొదటి ప్రముఖ రచనగా భావించాడు. నవలారచయితగా గాల్స్‌వర్దీకి పేరు తెచ్చిన రచన 'ది ఫర్సైట్ సాగ'. అతని విస్తృతమైన రచన 1906లో వెలువడింది. 'ది మాన్ ఆఫ్ ప్రాపర్టీ' ఉన్నత మధ్యతరగతి మీద ఎక్కుపెట్టిన విమర్శ. దీని అనుబంధ రచనల్ని గాల్స్‌వర్దీ వెంటనే చేయలేదు. మొదటి ప్రపంచ యుద్ధం ముగిశాక 1920లో 'ఇన్ ఛాన్సరీ', 1921లో 'టులెట్' రచించాడు. ఈ మధ్యలో అతను చాలా నవలలు, కథలు, నాటకాలు రచించాడు. 'ది ఫర్సైట్ సాగ' యొక్క మూడు భాగాలు 'ఎ మోడర్న్ కామెడీ', 'ది వైట్ మంకీ' (1924), 'ది సిల్వర్ స్పూన్' (1926), 'స్వాన్ సాంగ్' (1928)లో దీనికే సంబంధించిన రెండు ఇంటర్లూడ్స్‌నీ 'ఏ సైలెంట్ ఊయింగ్', 'పాసర్‌బై' (1927) రచించాడు. వీటికి 1930 లో రచించిన 'ఆన్ ఫర్సైట్ సాగ' అనే కథల సంకలనాన్ని కూడా జోడించవలసి వుంటుంది. వయసు పెరిగిన కొద్దీ గాల్స్‌వర్దీ తన నవలలతో తాదాత్మ్యం చెందాడనిపిస్తుంది. సోమ్స్ ఫర్సైట్ పాత్ర ద్వారా ఈ విషయం మనకు అవగతమౌతుంది.

గాల్స్‌వర్దీ నాటక కర్తకూడా. న్యాయం యొక్క రెండు నాల్కల ధోరణి లాంటి సాంఘిక సమస్యల్ని ఈ నాటకాల్లో చిత్రించాడు. అతను 1906లో వ్రాసిన 'ది సిల్వర్ బాక్స్', 1910లో వ్రాసిన 'జస్టిస్' ప్రసిద్ధమైన నాటకాలు. వాటివల్లనే బ్రిటన్‌లో జైళ్ల సంస్కరణ చేపట్టడం జరిగింది. 1914లో వ్రాసిన 'దిమాబ్' మొదటి ప్రపంచ యుద్ధం మీద గాల్స్‌వర్దీ ఆలోచనల్ని తెలియజేస్తుంది. ఇందులో సామాన్య జన సమూహంలో వుండే యుద్ధోన్మాదాన్ని విశదీకరించాడు.

# వస్తువిలువల నుంచి సంబంధాల అనుబంధంలోకి !

– నాగసూరి వేణుగోపాల్

Bioneers - అనే పదం చూడగానే యిదేదో ఇంజనీర్స్‌కు సంబంధించింది అనే అభిప్రాయం కల్గింది. కానీ తరచి చూస్తే అది సరికాదని బోధపడింది. 'బయోనీర్స్' అనేది Biological Pioneers అనే దానికి పొట్టిపేరు. సరే, ఈ కొత్తపదాల అవసరం ఏమిటా అని సందేహం రావచ్చు! ఇప్పటి ప్రకృతి వినాశానికీ, పర్యావరణ కాలుష్యానికీ, రకరకాల కొత్త జబ్బులకు నాగరికతను, యంత్రాన్నీ, సైన్స్‌నూ నిందించి ఫలితం లేదు. ఇపుడు ఎదురయ్యే పర్యావరణ సమస్యలకు పరిష్కారాలను ఆకాశంలో వెతుక్కోనక్కరలేదు. ప్రకృతి నుంచే స్ఫూర్తి పొంది, ముందు కెడదామనే కొత్త ఆలోచనా పరులు బయలు దేరారు. ఇదివరకు వస్తువులను గౌరవించే సంస్కృతి వుంది, అలాకాక సంబంధాలను గుర్తించి, గౌరవించే సంస్కృతి రావాలని వీరంటున్నారు. ఈ సంబంధాలు కేవలం మనషుల మధ్యనే కాదు; మనుషులు, జంతువులు, మొక్కలు, నేల - వీటన్నిటి మధ్యన అనుబంధం వుండాలి, ఇదీ స్థూలంగా 'బయోనీర్స్' దృక్పథం. వారి కృషికూడా యిదే దిశగా నడుస్తూవుంటుంది. దానికి తగిన రీతిలోనే కొత్త టెక్నాలిజి రూపు పోసుకుంటోంది.

అట్లని ఈ బయోనీర్స్ అంతా చాలా గొప్ప శాస్త్రవేత్తలు, మేధావులు అనుకుంటే పొరపాటే అవుతుంది. నిజానికి అటువంటివారు కొంతమంది వున్నా, మిగతా వారిలో రైతులు, విద్యార్థులు, పూజారులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, రేడియో కార్యక్రమాలు సమర్పించే వారు, పర్యావరణ వేత్తలు, డిజైనర్స్, రచయితలు, కళాకారులు, రాజకీయ ఉద్యమకారులు... యిలా చాలా రకాల మనుషులున్నారు. అయితే వీరంతా భావించేది ఏమంటే పారిశ్రామిక శకం అంతరించింది, జీవశాస్త్రయుగం ఆరంభమయ్యిందని. ప్రతి పర్యావరణ సమస్యకు పరిరక్షణా మార్గం వుందని వీరు బలంగా నమ్ముతారు. అట్లని వీరు చెప్పే విషయాలన్నీ హాయిగా మనోజ్ఞంగా వుంటాయని దాఖలాలేదు. ఎందుకంటే మన జీవవ్యవస్థలన్ని ప్రమాదం అంచున వున్నాయి. జీవ వైవిధ్యం (Bio diversity) అనేది దాదాపు సహజంగా మరణిస్తుందా - అనేంత స్థితి దాపురించింది. ఎంతో సారవంతమైన నేల పై పొరలు విషపూరితం కావడమే కాదు, దాదాపు అదృశ్యమైపోతున్నాయి. చాలా కొంతమందే ఆరోగ్యవంతమైన గాలి పీలుస్తున్నారు. కాన్సర్ అనేది ఒక ప్రకృతి విపత్తులా తయారైంది. ఈ జాబితా యిలా ఎంతో దూరం కొనసాగగలదు, దీనికి అంతు లేదు. అయితే అదే సమయంలో దార్శనికతతో ముందుకెళితే పరిష్కారాలు సాధ్యమనే ఈ బయోనీర్స్ అంటారు.

సమస్యలు బాగానే వున్నాయి. చెప్పే విషయాలు ఆసక్తిగా వున్నాయి. అయితే యివి ఎంత వరకు సాధ్యం? - అని ఎంతోమందికి సందేహంరావడం సహజం. ఉదాహరణకు పాల్‌స్టామెట్స్ (Paul Stamets) చేసే పని గమనిద్దాం. ఇతను వాషింగ్‌టన్‌లో ఔషధీయుత పుట్టగొడుగులు పెంచే ఫ్యాక్టరీ నడుపుతున్నాడు. స్టామెట్స్ బృందం పుట్టగొడుగులలో వుండే మైసిలయం (Mycelium) విషపూరిత పదార్థాలను విచ్ఛిన్నం చేయగలదని గుర్తించారు. దారపు పోగుల అట్ట లాంటిది - మనకు కనబడే గొడుగు క్రింద, కాండం వద్ద వుంటుంది. ఇది విషపదార్థాలను వడగట్టగలదు. దీన్ని 'మైకొరిమిడేషన్' (Mycoremediation) ప్రక్రియ అంటారు. ప్రకృతిని జీవ సంబంధ ప్రక్రియల ద్వారా ఎలా శుభ్రం చేయుగలమని అధికార యంత్రాంగం అడిగినప్పుడు ఈ ప్రక్రియను ముందుంచాడు స్టామెట్స్. డీజిల్‌లో ముంచిన చెత్త మీద పుట్టగొడుగులలో వుండే సిద్ధ బీజాన్ని (Spore) వుంచాడు. నెల తర్వాత గమనిస్తే అది బతుక గలదని గుర్తించాడు. అంతేకాదు అది కేవలం జీవించడమేకాక, పెట్రోలియం

---

నాగసూరి వేణుగోపాల్, ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్, ఆకాశవాణి, విజయవాడ

సంబంధిత ఉత్పత్తులను విడదీయగలదని గమనించాడు. ఇంకా అత్యంత ప్రమాదకరమైన E.Coli బాక్టీరియాను కూడా నాశనం చేయగలదని గుర్తించాడు. కానీ స్టామెట్స్ మాత్రం 'మైసిలియం' ఆపనిచేస్తోంది, నేను దాని వెంట వుండి పరిశీలిస్తున్నాను అంటాడు. లేదంటే జనిన్ బెనియస్ (Janine Benyus) ఆలోచనలు గమనిద్దాం. మనం దోచుకుని, పరిగెత్తే మనుషుల్లా ప్రవర్తిస్తున్నాం. లేదంటే యిక్కడే జీవించాలనే ఆలోచన వుంటే మనం యిలా వుండం - అని అంటోందీమె. ఏదైనా సమస్య వచ్చినపుడు ఈవిషయంలో ప్రకృతి ఎలా ప్రవర్తిస్తుందని ప్రశ్నించుకుని, పరిష్కారాలను అన్వేషిస్తాం - అని అంటారీమె! ఈమె పద్ధతి 'బయో మిమిక్రి' (Bio-mimicry) అనుసరించడం. మన సమాజం ఆరోగ్యం గురించి ఆలోచించాలంటే ముందుగా వృక్షజాలం ఆరోగ్యాన్ని ఎలా కాపాడు కుంటుందని మేము అన్వేషిస్తాం - ఇదీ వీరి దృక్పథం.

1990లో కెన్ని అసుబెల్ (Kenny Ausubel) ఆలోచన ఉద్యమంగా మారింది. ఇపుడు తన భార్యతో కలసి ఫలితాలు చూస్తున్నాడు. ఇపుడు ఈ ఉద్యమంలో చాలామంది వున్నారు. 1999 సం॥ ''హీరో ఆఫ్ ది ప్లానెట్'' గా 'టైమ్' పత్రిక ద్వారా ఎంపిక అయిన విలియం మేక్‌డోనఫ్ (William McDonough) యిపుడు బయోనీర్స్ గ్రూపులో ఒకరు. అలాగే అలీస్ వాకర్ అనే రచయిత, 'ది బాడి షాప్' అనే మీడియా కంపెని స్థాపకుల్లో అనితా రోడిక్‌లు కూడా ఈ బృందంలో వున్నారు. ఇటీవల కాలిఫోర్నియాలోని శాన్ రాఫిల్ (San Rafael)లో ఈ బయోనీర్స్ అంతా కలసి సామూహికంగా ప్రకృతి గురించి, పర్యావరణం గురించి ఆలోచనలు చేశారు. అయితే ప్రతి ఒక్కరు ఏదో ఒక ప్రత్యేకతతో కృషి చేస్తున్నట్లు విశ్లేషణలు కనబడుతున్నాయి. దేశవాళి హక్కులు, సంస్కృతి కాపాడే రీతిలో వుండే ఆర్థికాభివృద్ధి వ్యూహాలు రూపొందించాలనే 'ఫస్ట్‌నేషన్స్ డెవలప్‌మెంట్ ఫండ్' అధ్యక్షులు కూడా యిక్కడ హాజరయ్యారు. మరో 'బయోడైనమిక్' రైతు గడ్డికోసే విధానంలో కొత్త పద్ధతి రూపొందించారు. ఇలా గడ్డి కోస్తే ఒక అంగుళం మేర నేల పై పొర పెరుగుతుంది. ఇది కల్పన కాదు వాస్తవం.

ఇలా ఎంతోమంది 'బయోనీర్స్' ప్రకృతిని గురువుగా తీసుకుని కృషిచేస్తున్నారు. వీరు కేవలం శాస్త్రవేత్తలు, ఉద్యమ కారులే కాదు, ఆధ్యాత్మిక, సమాజిక నాయకులు. ప్రత్యామ్నాయ ఆరోగ్య విధానాల కోసం కృషిచేసే ప్రొఫెషనల్స్. అలా కలసి, ఒక దార్శనికతతో పనిచేస్తే మెరుగయిన పర్యావరణం, సమాజం తయారవుతుందని నమ్ముతున్నారు. ఇపుడు ప్రచార మాధ్యమాల దృష్టి వీరి మీద పడింది. 1960 దశకంలో మొదలైన పర్యావరణ ఉద్యమాలలో యిది మరింత అర్థవంతమైన మలుపు అని కూడా గుర్తించారు.

ఈ ఉద్యమ స్థాపకులైన కెన్ని అసుబెల్, నినాసైమెన్స్ (Kenny Ausubel, Nina Simans) దంపతులు ఈ ఆలోచనలు యింకా ఎక్కువ మందికి పంచాలని ఉవ్విళ్ళూరుతున్నారు. 'ప్రకృతి కుహరం నుంచి పొడుచుకు వచ్చిన విప్లవం' (Revolution from the Hearts of Nature) అనే రేడియో సీరియల్‌ను రూపొందించారు. ఇది యిపుడు అమెరికాలో 120 కేంద్రాలు, ఆస్ట్రేలియాలో 390 కేంద్రాల ద్వారా ప్రసారం చేయబడుతోంది. అంతే కాదు ఇంటర్ నెట్‌ను కూడా బాగా వాడుతున్నారు. అంతే కాదు ఆసక్తి వున్నవారు www.pioneer.org అనే వెబ్‌సైట్‌ను కాంటాక్టు చేయవచ్చు. 2000 అక్టోబరులో సమావేశం జరిగినపుడు ప్రసంగాలు ఇంటర్‌నెట్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అయ్యాయి.

ఇపుడు కావాల్సింది వస్తువులకు విలువకాదు, సంబంధాలకూ - అనుబంధాలకూ!

# సంస్కృతుల సంఘర్షణ ?!

– వి. అశ్వినికుమార్

ఈనాడు మనందరి దృష్టిని ఆకర్షించేది; ఆలోచింపజేసేది ప్రపంచ మానవాళి మధ్య దూరాలు చెరిగి పోవడం - అంతరాలు తరిగిపోవటం. సాధారణ, నైతిక విలువల పునర్ నిర్వచనం, విశ్వాసాల ఏకీకరణ, సైద్ధాంతిక సంఘాల స్థాపన మొదలైన వాని కారణంగా ''ఒక విశ్వమానవ సంస్కృతి'' ఆవిష్కారం జరుగుతున్నదా అని!

ఈ ఆలోచనలు వెల్లూనటానికి కారణం 'గాట్', 'వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్', 'డేవో ఫోరమ్' వాతావరణంలో తిరుగాడే మేధావులు, ఆర్థికశాస్త్రవేత్తలు, ప్రసార మాధ్యమాధిపతులు, దేశాధినేతలు, వ్యాపారవేత్తలు సృష్టించిన - ''ఫైవ్ స్టార్ - హై ఫ్లయింగ్ - ఇంగ్లీష్ స్పీకింగ్ ఒన్ వరల్డ్ సినేరియా''! వీరి నమ్మకాలు మార్కెట్ ఎకానమి, రాజకీయ ప్రజాస్వామ్యం, వ్యక్తి వాదన లాంటివి. (ఇవే పాశ్చాత్య నాగరికతాంశాలు కూడా అయి ఉండటం గమనించాలి.) ఈ కోర్ గ్రూప్ ఎన్నో ప్రభుత్వాలతో సంబంధాలు కలిగి, అంతర్జాతీయ సంస్థలను (IMF, WB) ప్రభావితం చేయగలిగి, ఎన్నో సైనిక సంస్థల అధినేతలతో సన్నిహితంగా మెలగగల శక్తివంతమైన అంతర్జాతీయ సమాజం''.

వీరికి ఉన్న శక్తి సంపదలను బట్టి అంతర్జాతీయ వ్యవహారాలలో వీరి ప్రాముఖ్యత గణనీయమైనదే కాని ఇదే ''అంతర్జాతీయ సంస్కృతి'' అని ''ప్రపంచ నాగరికత'' అని చెప్పుకోవటం హాస్యాస్పదం. ఎందుకంటే వీరి భావాలతో ఏకీభవించే వారు పాశ్చాత్య దేశాలకు వెలుపల ఒక్క శాతం కూడా లేరు!

★ ★ ★

పాశ్చాత్య నాగరికతా ప్రభావం, సమాచార విప్లవం ద్వారా ప్రపంచం నలుమూలలా పరచుకుందని, అదే సర్వమానవ సంస్కృతిగా రూపొందుతుందనే వాదన కూడా సరి కాదు. ''బేవాచ్'' లాంటి టీవీ సీరియల్స్, 'టైటానిక్', 'జేమ్స్‌బాండ్' వంటి హాలీవుడ్ చిత్రాలు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందుతున్నాయి. వివిధ దేశాలలో తయారవుతున్న వినియోగ వస్తువులు అన్ని దేశాల ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి వస్తున్నాయి.

ఒకే రకమైన ఇష్టాయిష్టాలు, ఒకే రకమైన వస్తు వినియోగం, ప్రపంచ వ్యాప్తంగా ఒకే నాగరికతను సృష్టిస్తుందనే ఆలోచన సరికాదు.

తరతరాలుగా నూతన ప్రక్రియలు ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి చేరుతూనే ఉన్నాయి. వీటి ఉపయోగం కేవలం ప్రజల వినియోగార్థమే కాని వారి వారి సంస్కృతులపై ఎలాంటి ప్రభావం ఉండకపోవచ్చు.

★ ★ ★

ఏ సంస్కృతికైనా మూల స్తంభాలు - భాష, మత విశ్వాసాలు.

ఒక ''ప్రపంచ నాగరికత'' ఆవిర్భావం జరుగుతున్నదంటే ఒకే ప్రపంచ భాష, మతాల గురుతులు పొడచూపాలి కదా? కాని అలాంటి దాఖలాలు కానరావు.

---

వి. అశ్వినికుమార్, విజయవాడ, పాన్ ఏషియన్ ట్రావెల్ ఏజన్సీ ప్రెసిడెంట్,
సాహితీ వ్యవసాయం అభిరుచి

పాశ్చాత్య దేశాల వ్యాపారస్థులు ఆంగ్ల భాషను ప్రపంచ భాషగా అభివర్ణిస్తున్నా, అందులో వాస్తవం లేదు సరికదా గణాంక వివరాలు అందుకు భిన్నంగా ఉన్నాయి, చూడండి: 1958లో ఆంగ్ల భాష మాట్లాడే వారు దాదాపు పదిశాతం ఉండగా 1992లో ఏడున్నర శాతానికి తగ్గిపోయింది. అయినా ప్రపంచ వ్యాప్తంగా ఆంగ్ల భాష ఒక వ్యాపార సాధనంగా, భిన్న సంస్కృతులను పరస్పరం పరిచయం చేసుకోవటానికి ఉపయోగపడుతున్న భాష మాత్రమే కాని ఆ సంస్కృతుల ప్రత్యేకతలను చెరిపివేసేది కాదు. అంటే అది ఒక సమాచార సాధనమే కాని సంస్కృతీ బంధనం కాదు.

ఆంగ్ల భాష యొక్క ప్రత్యేకత గత పాతిక సంవత్సరాలుగా పూర్వపు సంస్కృతి వాసనల నుండి, ప్రాంతీయ అనన్యత నుండి దూరమై ఒక వ్యాపార భాషగా రూపొంది, సమాచారసాధనంగా మారింది.

★ ★ ★

ఒక ప్రపంచ భాష రూపొందటానికి ఆస్కారం లేకపోయినా ఒక ప్రపంచ సంస్కృతి ఆవిష్కరింపబడటానికి ఏమయినా అవకాశం ఉందేమో చూద్దాం.

ఇరవయ్యో శతాబ్దపు మలిభాగంలో నేల నాలుగు చెరగులా మత విశ్వాసాల పునర్ వ్యక్తీకరణ గణనీయంగా జరిగింది. అంతే కాక మత ఛాందసులు కూడా అతి ప్రమాదకరంగా తలెత్తారు. ఈ ధోరణి భిన్న మతాల విభేదాలను మరింతగా బలపరిచింది. ఇక్కడ ఒక విషయం గమనించాలి, ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవ, ఇస్లాం మతాలు ఇరవయ్యో శతాబ్దంలో విస్తారంగా వ్యాపించాయి.

శతాబ్దారంభంలో ఇరవై ఆరు శాతం ఉన్న క్రైస్తవులు చివరి దశకంలో ముప్పై శాతానికి పెరిగారు. అదే పన్నెండున్నర శాతం ఉన్న ముసల్మాన్‌లు ఇరవై శాతానికి ఎదిగారు. విపరీతంగా పెరుగుతున్న జనాభాలో వారి శాతం ఎక్కువగా ఉండటమే ముఖ్య కారణం. కాని ఇవి విశ్వమతాలుగా చలామణి అయ్యేందుకు అర్హత పొందలేవు.

★ ★ ★

ఒక విశ్వ మానవ నాగరికత ఆవిర్భవించడానికి గల అవకాశాలు ఈ క్రింది మూడింటిలో ఏవైనా కావచ్చు.

మొదటిది : - కమ్యూనిజమ్, సోవియట్ యూనియన్ పతనం. దీనితో ఒక చరిత్ర ముగిసింది. ప్రపంచ ప్రజాస్వామ్య విధానానికి విజయం చేకూరింది.

రెండవది : - ఇప్పటి విశ్వమానవ వ్యాపార సంబంధాలు, సమాచార విప్లవం, జెట్ వేగంతో తరిగిపోతున్న దూరాలు, ఏకీకృత సంస్కృతికి, ఆధునిక నాగరికతకు దోహదాలుగా గుర్తించడం.

మూడవది : - రెండు శతాబ్దాల నుండి తప్పనిసరిగా జరుగుతున్న ఆధునీకరణ ప్రపంచ వ్యాప్తంగా ఒక సంస్కృతిని ప్రోత్సహించడం.

ఇందులో మొదటిది ప్రచ్ఛన్న యుద్ధచ్ఛాయల్లో వేళ్ళూని, కమ్యూనిజానికి ప్రత్యామ్నాయం ప్రజాస్వామ్యం ఒకటే అనే ఆలోచన! కాని ప్రత్యామ్నాయాలు చాలానే ఉన్నాయి. జాతీయత, పెట్టుబడి దారి, అథారిటేరినిజమ్, వ్యాపార కమ్యూనిజమ్ (చైనా) మొదలైన వాటికి ప్రాణ ప్రతిష్ఠ జరిగింది. అంతేకాక ఈ లౌకికసిద్ధాంతాలకు వెలుపల అన్ని మతాలు దేదీప్యమానంగా వెలుగొందుతున్నాయి!

కమ్యూనిజం కూలిపోవటం కేవలం ప్రజాస్వామ్య విజయమనేది అర్థంలేని ఆలోచన. అంతేకాక మరో దారి లేక మధ్య, ప్రాచ్య ఆసియా, తూర్పు ఆసియా దేశాల ప్రజలు పాశ్చాత్య ప్రజాస్వామ్య సంస్కృతిని కౌగలించు కొంటారనేది కూడా భ్రమతో కూడిన వాదన మాత్రమే.

ప్రచ్ఛన్న యుద్ధ కాలపు మానవాళి విభజన ముగిసింది. కాని తరువాత వెలుగులోకి వచ్చిన మత సంస్కృతీ పరమైన మౌలిక వర్గీకరణ కొత్త సంఘర్షణలను రేపుతోంది.

★ ★ ★

ప్రపంచ ఆర్థిక విధానం లేక వ్యూహం అనేది నేటి నిజం.

సమాచార విప్లవం, జెట్‌వేగం లాంటి సాంకేతిక విధానాలు, డబ్బు, సరకు, విజ్ఞానం, అభిప్రాయాలను తేలికగా, చౌకగా నలుమూలలకు రవాణా చేయ వీలు కల్పిస్తున్నవి.

కాని ఈ ప్రక్రియ పర్యవసానం ఏమిటి?

ఈ నిరంతర సమాచార ప్రవాహంలో చిన్న సమాజాలు ఎంతగా దగ్గరవుతున్నాయో వారి వారి అనన్యతను కాపాడు కోవటానికి అన్య సంస్కృతుల నుండి అంతే దూరంగా ఉండే ప్రయత్నం జరుగుతోంది.

★ ★ ★

**వివిధ నాగరికత - సం**

**హిందూ :-** ఈ సంస్కృతీ పరంపర భారత ఉపఖండ
సంబంధాలు, ఆధ్యాత్మిక ప్రాతిపదికగా ఈ ఆఖండ సంస్కృ

**చీనీ :** - ఈ సంస్కృతి కూడా ఎంతో పురాతనమైనది
సంస్కృతిగా మార్పు చెంది విరాజిల్లింది.

**బౌద్ధం :** - రెండు వేల సంవత్సరాల పైగా భారత ఖ
ఆయా ప్రాంతాల సంస్కృతులతో సంగమించి ఎన్నో మా
శ్రీలంక, థాయ్‌లాండ్, బర్మా, లావోస్, కంబోడియా దేశా
కూడా ఈనాటికీ ప్రాచుర్యం పొంది ఉంది.

**ఇస్లాం :** - ఏడవ శతాబ్దంలో అరేబియా ఎడారుల్లో పు
విస్తరించి భారత దేశంలో ప్రవేశించి, దక్షిణాసియాలో కా
తులు ఎంతో భిన్నంగా వృద్ధి చెందాయి.

**పాశ్చాత్య :-** అంటే పాశ్చాత్య క్రైస్తవ నాగరికత అనే అ
చెందాయి.

**లాటిన్ అమెరికా :-** ఇది కూడా పాశ్చాత్య నాగరికతే
పోయింది. స్థానిక సంస్కృతుల సమ్మేళనంతో సుసంపన్న
సమాజాలను రూపు మాపివేశారు.

**క్రైస్తవ - స్లావ్ నాగరికతలు :** - తూర్పు ఐరోపా, ర
తలెత్తింది. ఇస్లాం - క్రైస్తవ మత ఘర్షణలకు ప్రధాన రంగాలు

**ఆఫ్రికా :** ఇథియోపియాలో అతి పురాతనమైన నాగరి
ఆఫ్రికా ఇస్లాం గొడుగు క్రిందకు చేరి, ఇతర ఆఫ్రికా దేశాలు

ఇప్పుడు ఆఫ్రికన్లు తమకు చెందిన సంస్కృతి కోసం,
దక్షిణాఫ్రికా వజ్రాల గనుల్లో వెతుక్కుంటున్నారు!

ఆధునీకరణ, ఆర్థిక సరళీకరణలు ఒక విశ్వమానవ నాగరికతను రూపొందిస్తున్నాయనే వాదన పాశ్చాత్య నాగరికత వైపే మొగ్గు చూపుతున్నది.

ఆధునిక విద్యా విధానాలు, వైద్య సదుపాయాలు, పనితీరులు, సంపద వర్గీకరణ ఇవన్నీ విశ్వ మానవ సమాజం రూపొందటానికి దోహదం చేస్తాయని వీరి వాదన.

పరంపరాగత సంస్కృతి వాసనలతో అలల్లారే సమాజాలకు, పర్యావరణ కాలుష్యంతో కొట్టు మిట్టాడుతున్న ఆధునిక సమాజాలకు ఎంతో వ్యత్యాసం ఉంది. అంతేకాకపూర్వపు సంస్కృతులు ఎలా అయితే భిన్నంగా ఉండేవో ఆధునిక సమాజాలు కూడా పరస్పర వైవిధ్యంతోనే ఉంటున్నాయి.

★ ★ ★

అయినా ఆధునిక సమాజాలకు రెండు అనుకూల పరిస్థితులున్నాయి.

మొదటిది : పూర్వ కాలంలో లేని వేగం, రెండవది : యాంత్రీకరణ.

పూర్వ సమాజాలు ఎక్కువగా వ్యవసాయం, వృత్తి పనుల పైనే ఆధారపడి ఉండేవి. ఇవన్నీ వీరి సంస్కృతికి దోహదం చేసేవి. అంతే కాక ఎక్కువగా ప్రకృతి, వాతావరణం పైన ఆధారపడి ఉండేవి. అందుకు భిన్నంగా - ఆధునిక సమాజాలు పని వాతావరణాన్ని తామే సృష్టించుకుని, ప్రకృతి వైవిధ్యానికి దూరంగా, ఆధారపడకుండా ఉండగల్గుతున్నాయి.

★ ★ ★

## ం పుట్టుపూర్వోత్తరాలు

సు వేల అయిదు వందల ఏండ్ల పైబడి విలసిల్లింది. మానవ
ల్లింది.

ల అయిదువందల ఏండ్ల క్రితం ఒకటిగా మొదలయి మరో

, చైనా, కొరియా, వియత్నాం, జపాన్ దేశాలకు విస్తరించి
ం లోనయింది! ఇప్పటికీ బౌద్ధమతం అని చెప్పుకోదగింది
ఉంది. ఇంకా టిబెట్, మంగోలియా, భూటాన్ దేశాలలో

ంచి చీలి ఉత్తర ఆఫ్రికా, నైజీరియా, మధ్య ఆసియా వరకు
. ఇందులో అరబిక్, టర్కీ, పర్షియా, మలయా సంస్కృ

తాబ్దం నుండి ఐరోపా, ఆ తర్వాత అమెరికాలో ఎంతో వృద్ధి

క ప్రత్యేక గుర్తింపు కలిగి, ఎక్కువ కాథలిక్ రీతిలోనే ఉండి
ంకు భిన్నంగా ఉత్తర అమెరికాలో స్థానిక (రెడ్ ఇండియన్)

్ల సనాతన క్రైస్తవ నాగరికత సోవియట్ పతనం తర్వాత మళ్లీ
ంలోనే వున్నాయి.

తులు ఉన్నాయనేది నిర్వివాదాంశం. కాని ఆఫ్రికా - తూర్పు
గరికత ప్రభావంలో పడి ఎంతో కాలం అణిగి ఉన్నాయి.

ం ప్రాంతపు ఇసుక తిన్నెల్లో, బోట్స్వానా చీకటి అడవుల్లో,

ఆధునిక సమాజాలు ఎన్నో విషయాలలో సమరూపాలలో కన్పిస్తాయి. అట్లా అని అవన్నీ సజాతీయంగా కలిసి పోతాయని భ్రమపడలేము. ఆ అవసరం కూడా లేదు.

ఈ ఆధునికత సమాజాలన్నింటినీ ఏకానురూపం చేస్తుందని, అది పాశ్చాత్య రీతిలో ఉంటుందనే వాదంలో బలం లేదు.

ఎనిమిది, తొమ్మిది శతాబ్దాల నాటి నుంచి రూపొందిన పాశ్చాత్య సమాజం రెండు మూడు శతాబ్దాల క్రితం నుండి ఆధునీకరణ చెందింది. అపురూపమయిన సాంప్రదాయ రీతి దీని ప్రధాన లక్షణం. క్రైస్తవ మత రీతుల సమ్మేళనమే కాకుండా, ఆధ్యాత్మిక, లౌకిక అధికారాల విభజన, పాశ్చాత్య సంస్కృతిని ఇతర నాగరికతలకు భిన్నంగా చేసి ఆధునీకరణకు ముందు తరంగా నిలిపింది.

★ ★ ★

ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం నుండి బయటపడిన ప్రపంచ ప్రజలు ఆర్థిక రాజకీయ సిద్ధాంతాల పరంగా కంటే తమ తమ భిన్న సంస్కృతుల ద్వారానే గుర్తింపబడుతున్నారు.

నేటి ప్రజలు, దేశాలు ముఖ్యంగా తెలుసుకోగోరేది ఒక్కటే ''మేమెవ్వరం?'' దీనికి సమాధానం వారికి పరంపరాగతంగా వారి పుట్టు పూర్వోత్తరాలు, మత విశ్వాసాలు, భాష, చరిత్ర, నైతిక విలువలు, ఆచార వ్యవహారాలు, సంఘ పరివారాల ద్వారానే తెలియ వస్తుంది.

ప్రజలు - సాంస్కృతిక సంస్థలతో, సంఘాలతో, మత కూటములతో, నైసర్గిక పరిసరాలతో, ఇంకా విపులంగా తమ సంస్కృతితోనే గుర్తింపబడతారు.

''మనమెవ్వరమో'' ఎలా తెలుస్తుంది ?

ముందుగా మనమెవ్వరం కాదో తెలియ జెప్పాలి!

ఇంకా లోతుగా చూస్తే మనకు భిన్నంగా ఎవరున్నారో గుర్తించాలన్నమాట.

★ ★ ★

**సంస్కృతుల సంఘర్షణ :**

రాజ్యాంగ దేశాలే ఇప్పుడు ప్రపంచ ప్రధాన పాత్రలు. పూర్వం లాగానే ఇప్పుడు కూడా వారి లక్ష్యం అధికారం, సంపదలే. ఈ దేశాల ప్రజల జీవన సరళి వారి సంస్కృతి విభేదాంశాలపైన ఆధారపడి ఉంటుంది.

ప్రచ్ఛన్న యుద్ధ శీతల మేఘాల క్రింద మూలిగిన మూడు కూటములు, ఇప్పుడు ప్రపంచంలో ఎన్నో ప్రధాన సంస్కృతులుగా విడిపోయి వెలుగుతున్నాయి. ఆసియా అరబిక్ సమాజాలు ఆధునిక ప్రపంచ సరళీకరణ వాతావరణంలో తమ తమ సంస్కృతుల ప్రధాన్యతలను నిలుపుకుని సుస్థిరం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ మధ్య నే పర్యటించిన నియోరిచ్ అరబిక్ దేశ ప్రజల పరిస్థితులను గమనిస్తే రెండు విషయాలు ప్రముఖంగా కనిపించాయి. ఒకటి కష్టపడకుండా వచ్చిపడుతున్న పెట్రో డాలర్లు - రెండు తమకు తెలియకుండా తరలిపోతున్న ప్రకృతివనరులు!

సాంకేతికంగా తమ సహాయాన్ని ఒక చేత్తో అందిస్తూ, అదీ ఖరీదుకే - రెండో చేత్తో వీరికి పెద్దగా అవసరంలేని అధునాతనమైన రహదార్లు, ఆకాశహర్మ్యాలు - అందుకు అవసరమైన అనేకానేక అతి

ఖరీదయిన వస్తు సమూహాలు అందించి, అదే సంపదను చట్టపరంగా హుందాగా తరలిస్తున్న పాశ్చాత్య బహుళజాతి సంస్థలే - ఇప్పుడు వీరికి మేలు చేస్తున్నట్లు ఎంతమాత్రం కాదు. అభివృద్ధికి దారి చూపేవి కావు. ఇంత గందరగోళ స్థితిలో వీరు తేరుకోవటానికి అవకాశం కూడా ఇవ్వకుండా వీరి చట్టాలు కూడా వీరిని సోమరిపోతులను చేస్తున్నాయి. ఇవి కూడా తెల్లజాతివారి సలహామేరకే - ఇక్కడి రాజులు - యువ రాజులు చేసిన ఫర్మానాలే! మరి గత కాలపు - తరతరాల ఎడారి సంస్కృతి - ప్రకృతి ప్రకోపానికి - కాలే ఎండలో మండే ఇసుకలో బ్రతికి బట్ట కట్టి నేటివరకు నిలబడిన తరాలు - తమ తమ సంస్కృతీ చిహ్నాలను ఓమట్టికోటలో సమాధి చేసి - ప్రపంచానికి చూపుతున్నారు. ఖర్జూరాలు - ఘుమ ఘుమలాడే గులాబి టీ ఇచ్చి తృప్తిపడుతున్నారు!

కొంచెం ప్రక్కగా వెళ్తే - చేయటానికి పనిలేక - రేకుల పాకల్లో - ఇంటి ముందు సరైన దారి - మురుగు పోయే వీలులేని కాపరాలు ఎన్నో!

పెట్రోలు తాగలేరు కదా - మరి మంచి నీళ్లు కొనాలి అవి ఎంతో ఖరీదు!

పండించేందుకు - పంటలు, పెంచేందుకు తోటలు - కనుచూపు మేరలో కానరావు - వీరి భవిష్యత్తు ఏమిటి? వీరి సంఘర్షణ ప్రస్తుతం తమ అయిడెంటిటీని కాపాడుకోవటం? అదీ కేవలం దుస్తుల్లో......

తరువాత డీజిల్ అడుగంటితే - అంతా అంధకార బంధురం?

అవసరానికి మించి నిర్మించిన బహెరిన్‌కాజ్‌వే బ్రిడ్జి - అయిదు బిలియన్ డాలర్లు తరలి పోయాయి! పైన కారులు - క్రింద ఓడలు కానరావు? వీటన్నిటికి ఇక్కడ ప్రజాస్వామ్య ప్రభుత్వాలు లేక పోవటం - పాశ్చాత్యుల పని సులభంగా జరిగిపోతున్నది.

క్రొత్తగా - రష్యాలో తలెత్తిన మాఫియా మాదక ద్రవ్యాలను, మదవతులను సమకూర్చి - మిగిలిన దీనార్లను దోచుకుంటున్నారు.

ఇందుకు భిన్నంగా ఇజ్రాయెల్ దేశం సర్వతోముఖాభివృద్ధి చెంది ఆర్థికంగా, ఆయుధ పరంగా; వ్యవసాయ ముఖంగా - అగ్రగామిగా నిలుస్తోంది! గత రెండు ప్రపంచ యుద్ధాల్లో భయంకరంగా నాశనమైన జాతి సంస్కృతిని అనతి కాలంలోనే పాలు - తేనెలూరే నేలపై ఆవిష్కరింప చేసుకున్నది!

ఈ సందర్భంగా పాశ్చాత్యులు పెట్టుబడిదారీ విధానానికి విశ్వమానవ సమాజానికిగల సంబంధాలు గుర్తెరిగి, ప్రపంచ బహుముఖ (వివిధ) సంస్కృతుల గుణగణాలను అంగీకరించవలసి ఉంది. అంతేకాక, వారు తమ సంస్కృతిని, నాగరికతను నిలుపుకోవాలంటే, తప్పక సంఘటితం కావాలి.

పాశ్చాత్య దేశాధినేతలు, ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో పరిఢవిల్లుతున్న సంస్కృతుల, సమాజాల విషయంలో జోక్యం చేసుకోవటం ప్రపంచ శాంతికి, సుస్థిరతకు ఎంతో ప్రమాదం అని గ్రహించాలి.

పాశ్చాత్యులు, ఇతరుల ఇంటి విషయాలకు దూరంగా ఉండటమే కాక, తమ సమాజపు ప్రత్యేకతను విలక్షణాలను పునః ప్రతిష్ఠించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది!

# హిందీ సాహిత్యంలో స్త్రీవాద ప్రకంపనలు

- జి. మనోజ

సాహిత్యాన్ని 'వాదాల్లో' బంధించడం ఎంతవరకు సబబు అన్న విషయం ప్రశ్నించ పెడితే, 60వ దశాబ్దంలో పాశ్చాత్య దేశాల నుండి దిగుమతి చేసుకోబడిన 'స్త్రీవాద' సాహిత్యపు ప్రభావానికి ముందూ, తర్వాత కూడా స్త్రీ విషయపరంగా అనేక రచనలు భారతీయ భాషల్లో వెలువడినాయి. స్త్రీ ప్రాధాన్యత ఉన్న దేశం కాబట్టి ఆ రచనలు ఆదరించబడ్డాయి కూడా.

అయితే 1960 తర్వాత స్త్రీ పరమైన విషయాలు కొన్ని తులాదండాల్లో తూచబడి మరీ రాయబడ్డాయి. అది **Simone de Beauvoir (The Second Sex)** రచనలు కానీండి, లేదా **Mary Wollenstone Craft (A Vindication of the Rights of Women)** రచనలు అవనీయండి. స్త్రీ సమస్యలు స్త్రీల దృక్పథం ద్వారా, స్త్రీ సమస్యలు పురుష దృక్పథం ద్వారా విడివిడిగా చూడబడడం మొదలయింది. సాహిత్యంలో ఈ సమస్యకి ఒక సరయిన దృష్టికోణం దొరికింది అనుకొని సాహితీలోకం సంతోష పడబోయేముందే ఈ విడి విడి విశ్లేషణా దృక్పథం చాలా దూరం వెళ్ళింది. అసలు 'స్త్రీ సమస్య' ఏమిటీ అన్నది మరుగున పడి, దాన్ని ఒక స్త్రీ ఎలా విశ్లేషిస్తుంది - ఒక పురుషుడు ఎలా విశ్లేషిస్తాడు అన్న తర్కం మాత్రమే మిగిలింది. సమస్య సమస్యగానే ఉండిపోయింది.

మొదటగా పితృస్వామ్య వ్యవస్థ **(Patriarchal Society)** మీద ధ్వజం ఎత్తబడింది. పితృస్వామ్య వ్యవస్థలో స్త్రీ స్థానం కేవలం రెండవ స్థానం **(the other)** గా ధృవీకరించబడింది. స్త్రీవాద పరంగా ఇది ప్రధానమైన విషయం.

తర్వాత **('gender discrimination')** లింగ భేదం ఇంకో చర్చనీయాంశం. **'It is civilization that produces this creature (woman)'** అన్న పెద్ద **anthropological** వాదనని చలం గారు క్లుప్తంగా 'బ్రతుకే బానిసత్వం చేసి భర్త నుండి స్వేచ్ఛ నిచ్చి ఏం లాభం?' అని ఈ వాదానికి ఎంతో ముందుగానే వ్రాసారు. ఇది **'male bias'** గా కూడ చర్చించబడింది. దీనికోసం ఫ్రాయిడ్ మనో విశ్లేషణ కూడా అవసరమయింది. ఫ్రాయిడ్ ప్రభావం కేవలం పాశ్చాత్య సాహిత్యం వరకే ఆగిపోలేదు. భారతీయ భాషల్లోని రచనలు కూడా ఈ ప్రభావానికి లోనయ్యాయి.

ఫ్రాయిడ్ ప్రధానంగా స్త్రీ పురుష మనస్తత్వాల్లోని భేదాన్ని విశ్లేషించాడు. భౌతికంగా, ఆలోచనా పరంగా ఇద్దరూ పూర్తిగా విభిన్నమయిన అస్థిత్వాలని పేర్కొన్నాడు. తర్వాత మనో విజ్ఞానవేత్త ఏరీస్ సమానత **(equality)** - సాదృశ్యత **(similarity)** రెండు వేరు వేరు ధృక్పథాలుగా విశదీకరించారు. "ఏరీస్ ప్రకారం స్త్రీ పురుషులు ఒకే మానవ జాతి **(human race)** కి సంబంధించిన వారైనప్పటికి చాల విభిన్నమైన మానవాకృతి **(anotomy)** కలిగిన వారు. అలాగే వారి ఆలోచనా సరళి, దృక్పథాలు

---

జి. మనోజ, నాందేడ్‌లో ఆంగ్లోపన్యాసకులుగా పని చేస్తున్నారు.
ప్రస్తుతం ఆంగ్ల సాహిత్యంలో పరిశోధన చేస్తున్నారు.

వేరు వేరుగా ఉండే అవకాశాలే ఎక్కువ. అయినప్పటికి స్త్రీ వాదం సమానత మీద ఎక్కువ దృష్టి సారించింది. అయితే ఈ సమానత వివిధ స్థాయిల్లో వింకేంద్రీకరించబడుతుందని ఏరీస్ అభిప్రాయం. వివిధ రంగాల్లో వివిధ స్థాయిల్లో ఉండే సమానతని ఒకే స్థాయిలో, ఒకే దృష్టితో చూడడంతో స్త్రీవాదం తన ప్రాధాన్యతను కొంతవరకు కోల్పోయింది. ఏరీస్ దృష్టికోణం ఎప్పటికైనా అభినందనీయం''. ఇంత ప్రాధాన్యమైన ఈ ధృక్పథం మన భారతీయ భాషల్లో ఎందుకనో అంత వివరంగా విపులీకరించబడలేదు. పైన చెప్పబడినట్లుగా స్త్రీ పురుషులు రెండు విభిన్న అస్తిత్వాలు. సాదృశ్యత **(similarity)** చాలా తక్కువ. కాబట్టి సమానత **(equality)** కూడా ఆ విధంగా వేరు వేరు స్థాయిల్లో, వేరు వేరు రకాలుగా ఉంటుంది.

భారతీయ నేపధ్యంలో ఈ చిన్న మెలికని ఉపయోగించి రచనలని విశ్లేషిస్తే ఒక సమగ్ర స్వరూపం ఏర్పడుతుంది. పితృస్వామ్య అధికారం పితృఛాయగా, ఒక సక్రియాత్మక దృష్టితో చూడగలిగితే సమస్యకి ఒక **balanced analysis** దొరుకుతుంది.

హిందీ సాహిత్యంలో కూడా, మన తెలుగు సాహిత్యంలోలానే ఏ సాహిత్యాన్ని స్త్రీవాద సాహిత్యం క్రింద ముద్ర వేయాలో నిర్ణయించడం కష్టతరం. ఈ వాదానికి ముందే వ్రాసిన జైనేంద్ర జైన్ స్త్రీ 'ఆత్మపీడన' గురించి వ్రాసారు. మనసు - శరీరం వేరు వేరని తమ నాయికలతో చెప్పించారు (మృణాల్ - త్యాగ్‌పత్ర్); రాజేందర్ సింగ్ కిషన్ బేడీగారి 'ఏక్ చాదర్ మైలీసీ' ప్రధానంగా మానవీయ సంబంధాల దృష్టిలో అత్యుత్తమ రచన. అయినను అందులోని స్త్రీ పాత్ర మనో విశ్లేషణ చాలా సహజంగా ఉంటుంది. ఉత్తర భారత దేశంలోని ఒక తెగ **(tribe)** ఆచార వ్యవహారాలను వివరిస్తుంది.

తర్వాత దశాబ్దాలల్లో ప్రముఖంగా స్త్రీ పాత్రలకి ప్రాధాన్యత ఇచ్చి వ్రాసిన రచయితల్లో పేర్కొనదగిన వారు - మోహన్ రాకేష్ (ఆషాడ్ కా ఏక్ దిన్, లహరోం కే రాజ్‌హంస్, ఆధే అధూరే); సురేంద్ర్‌వర్మ (సూరజ్ కే అంతిమ్ కిరణ్ సె పహలె కిరణ్ తక్, ముఝే చాంద్ చాహియే); ధర్మవీర్ భారతి (సూరజ్ కా సాత్‌వా ఘోడా); రాజేంద్ర్ యాదవ్ (షహ ఔర్ మాత్, సునీతా కీ డయిరీ) ఇత్యాది తదితరుల్లో కమలేశ్వర్ కూడా పేర్కొనదగినవారు.

వీరి రచనల్లోని స్త్రీ ప్రధానంగా నగర నేపధ్యంలోని స్త్రీ. సమాజంలో తన స్థానం కోసం పోరాడుతూనే, తన అంతఃకరణంతో కూడా పోరాటం సాగిస్తుంది. ఒక గ్రామీణ వాతావరణం నుండి బయటపడి, ఇంటి నాలుగు గోడల నుండి బయటికి వచ్చినా తన మనోక్లేశం ఏ మాత్రం తరగని స్త్రీ పాత్రలు ఇవి.

స్త్రీ రచయిత్రుల్లో - మను భండారీ, మృదులా గర్గ్, మాణిక్ మోహిని, మాలతీ జోషి, మెహరున్నీసా పర్‌వేజ్, రజనీ ఫణీకర్, ఉషా ప్రియంవద, కృష్ణా సోబతీ ఇత్యాదులు ప్రముఖంగా పేర్కొనదగినవారు. మమ్‌తా కాలియా హిందీలో, ఆంగ్లంలో రాస్తారు.

ప్రధానంగా వీరి స్త్రీ పాత్రలన్నీ స్వాతంత్ర్యోత్తర కాలానివి. ఇంటా, బయట; క్రొత్తా, పాతల మధ్య, ఒక యుగసంధిలో తూగిసలాడుతూ దర్శనమిస్తాయి.

ఈ రచయిత్రుల్లో ఉల్లేఖనీయంగా మన 'లత' గారితో పోల్చదగ్గ రచయిత్రి మృదులా గర్గ్. వీరి స్త్రీ పాత్ర చిత్రీకరణ చాలా విమర్శలకు గురయింది. విలక్షణ మయిన స్త్రీలు ఆవిడ చిత్రీకరించిన స్త్రీలు. 'చిత్త కోబ్‌రా' అటువంటి విలక్షణ రచన.

గమనీయార్హమైన విషయం, నచ్చినా నచ్చక పోయినా, ఈ రచనల్లో చాలావరకు ప్రాధాన్యం స్త్రీ పురుష సంబంధాలు, వివాహేతర సంబంధాలకు ఇవ్వబడింది. స్త్రీ వాదం విశృంఖలతకి తద్వారా కుటుంబ విచ్ఛిన్నానికి దారి తీస్తుందని ఒక విమర్శ కూడా ఈ రచనల సమీక్ష ద్వారా వెలువడింది. కాకపోతే ఈ పాత్రలేవీ తమ సంస్కారాలని (!!!) పూర్తిగా విడనాడలేదు. సామాజిక పరంగా ఆ **norms** లో ఇమడక పోయినా, తమ మనసులో తమ నీతిసూత్రాలు తయారు చేసుకున్న ఘనిష్ఠ పాత్రలవి. నీతి సూత్రాలు కేవలం శరీరానికే కాక మనసుకి కూడా ఆపాదించాలని విశ్వప్రయత్నం చేసిన పాత్రలు. కాకపోతే పురుషుడికి విభిన్నంగా తన అస్థిత్వాన్ని తాను వెతుక్కునే ప్రయత్నంలో చాలావరకు తన శక్తి సామర్థ్యాలని ఖర్చు చేసిన పాత్రలు. తాను పురుషుడికి విభిన్నం అనే విషయం ప్రక్కన పెట్టి; అప్పటివరకే ప్రకృతి సహజమైన తన బలిష్ఠ అస్థిత్వ ప్రభావాన్ని పురుషుడికి తెలియచేయగలిగే బలీయమైన పాత్రల సృష్టి అవసరం.

ఈ వివిధ అభివ్యక్తీకరించిన భావాలతో పాటు ఎక్కడా రాయబడని, చెప్పబడని కోణాల్లో మనందరికీ తెల్సు స్త్రీ ప్రాముఖ్యత ఏమిటో. సందర్భోచితంగా ఇది చెప్పగలిగే ఓర్పూ, నేర్పూ ఇప్పుడు కావాలి. పురుషుడేమీ తనకు **counterpart** కాదన్న విషయం అందరికీ విదితమే. ఇటీవల కాలిఫోర్నియాలో ఒక **anti-feminist** సంస్థ స్థాపించబడింది. **'The Times of India'** లో **wives surrender to cult of obedience' - John Harlow!** ప్రకాశింపబడింది.

**'Men and women must work together to address gender disparity'** అంటూ **UN** వాళ్ళ వ్యాసం ఒకటి **June 8th, 2000 'The Times of India'** లో ప్రచురింపబడింది. దాని ప్రకారం స్త్రీ మీద అత్యాచారాల పట్ల వ్యతిరిక్తత పురుష సమాజం నుండి రావాలి. దానికోసం **White Ribbon Campaign** అనే కార్యక్రమం; **Men's group on gender equality** అనే సంస్థ; అలాగే ముంబాయిలో **Men against Abuse and violence** అనే స్వచ్ఛంద సంస్థ స్థాపించబడినాయి.

కొండొకచో, ఇది చదివిన ఫెమినిస్టులు మాకు ఈ పురుష సహాయం ఏమిటీ, మేమేం అంత నిర్బలులమా అని కోపగించుకోవచ్చు. కానీ ఈ **awareness** గుర్తింపబడాలి. చాలా అవసరం. జీవితాలు, రోజుటి దినచర్య స్త్రీ పురుషుల మధ్య బంధింపబడినపుడు సహజీవనానికి సహచర్యం చాలా అవసరం. సహజీవనంలో సమజీవనం కోరడం స్త్రీ అత్యాశ కాదు, అవసరం. అలాగే ఈ సమజీవనం సమరస జీవనం కావడం కోసం పురుషుడి సాహచర్యమూ, సహవాసమూ అంతే అవసరం. ఈ సమజీవనపు అభిలాషతో భారతీయ సాహిత్యంలో రచనలు రావాలని, వాటికి సాహితీలోకం ఏ వాదం క్రింద ముద్ర వేస్తుందో అని ఎదురు చూస్తూ.........

# రూపకళల్లో నగ్నత - అశ్లీలత

- కొండిపర్తి శేషగిరిరావు

నగ్నత అన్నదాన్ని గురించి నగ్నంగా చెప్పాలంటే, అది ఒక అశ్లీలత.

ఇది సాధారణమైన అభిప్రాయము.

గుప్తత బహిర్గతమైనప్పుడు సాధారణంగా నగ్నత అశ్లీలతగా అనిపిస్తుంది.

నిజానికి నగ్నత వేరు, అశ్లీలత వేరు. ఈ రెండు ఒకదానికి మరొకటి నీడలా ఉంటాయి. ప్రలోభాన్ని కలిగించేదిగా ఉంటే అది అశ్లీలత.

సుందర కళాజగత్తులో నగ్నత ఒక వెలుగు. రస జగత్తులోని సౌందర్య సృష్టిలో అది ఒక మానవ సౌందర్య సృజన. అశ్లీలత దానికి ఓ నీలినీడ. ఈ నగ్నభావనా, రూప సృజనలలో నగ్నతను రమణీయంగానూ రచించవచ్చు, అశ్లీలంగానూ పోతపోయవచ్చు. నగ్నతను రమణీయంగా రచించినప్పుడు అది రస జగత్తులో కళాసృష్టి అవుతుంది. అలా కానప్పుడు అది మన్మథ లోకంలో ప్రేరణకు చెందినది అవుతుంది. అలా అవటం అన్నది నగ్నతను ఎన్నుకున్న కోణంలో దాని సృజనలో ఉంటుంది. అంతేకాదు దానిని కళా సృజనలో మలచే తీరులోనూ ఉంటుంది. ఈ దృష్టి కోణాల ఏర్పాటులోనే కామము - కళ - అశ్లీలత - నగ్నత అన్నవి వేరౌతున్నవి.

లలిత కళల సృజనలో అన్ని విషయ సృజనాంశాలలో నగ్న రమణీయత కూడా ఒకటి. ప్రకృతి సౌందర్యం, మానవ సౌందర్యం అన్నవి కళా సృజన ప్రారంభమైనప్పటి నుంచి ఈ నాటి వరకూ ఉన్నాయి. మానవ సౌందర్యం ప్రకృతి సౌందర్యంలో ఓ అంశమే అయినప్పటికీ, ఆ సౌందర్యం ఓ విశిష్టమైన సౌందర్యంగా కళా సృష్టిలో ప్రాధాన్యత వహిస్తూ వస్తూ ఉంది.

★ ★ ★

సాహిత్య జగత్తులో గల సాహిత్య వర్ణనలతో నగ్నతను సుందరంగా వివిధ వర్ణనల శోభలతో దానిని సాహిత్యంలో అలంకరించటం అందరికీ తెలిసిన విషయమే. అందుకు ఎన్నో ఉపమానాలూ, ఉత్ప్రేక్షలూ, సాదృశ్యాలూ ఉన్నాయి. అంతేకాదు ధ్వన్యాత్మకంగా నగ్నతను రచనలలో పొదగటం కూడా ఉన్నది. ఇది అంతా అలంకారశాస్త్ర ప్రమాణంతోనే సాహిత్య రచనా క్రియలో ఆమోదయోగ్యం అయినది. ఆధునికమైన ఈ నాటి సాహిత్యంలోనూ ఈ నగ్నత పొదగబడి ఉంటోంది. ఈనాటి సాహిత్య ప్రక్రియలన్నిటిలోనూ ఎక్కడో ఒకచోట ఇది ప్రత్యక్షమౌతూ ఉంది.

ఈ నగ్నత అన్నది సాహితీ జగత్తులోనే కాదు మిగిలిన సాహిత్యేతర కళలైన నాట్య, చిత్ర, ఛాయాచిత్ర, శిల్ప కళలలోనూ ఉన్నది. వీటిలో నాట్యము - అభినయము అన్న కళలో నగ్నత

కొండిపర్తి శేషగిరిరావు, హిల్‌కాలనీ, ఇర్రిగేషన్ (కెనాల్స్) లో డాట్స్ మెన్‌గా పనిచేసి పదవీ విరమణ చేసారు. చిత్ర, సాహిత్యాలు అభిరుచులు

అన్నది ధ్వన్యాత్మకంగా, ఆహార్య అలంకరణలలో ఉన్నది. ఈ దృశ్య కళ సజీవ ప్రదర్శన కలది కాన ఇందులో నగ్నత కొంత పరిగణించబడినది. ఐనా కొంత ఔచిత్యాన్నీ, మరి కొంత అనౌచిత్యాన్నీ మేళవించి ప్రదర్శించబడుతోంది. ఈ కళలో అర్ధనగ్నతనూ, నగ్నతనూ సూచించే అంశాలు లేకపోలేదు. పైగా విన్యాసగతులు గల ఈ కళలో నగ్నత ధ్వన్యాత్మకంగా అప్పుడప్పుడు వ్యక్తమౌతుంటుంది. ఐనా నాట్యకళలో ఈ నగ్నతలోని సౌందర్యాన్ని విన్యాస భంగిమలలో తన సౌందర్యతత్వాన్ని ప్రదర్శిస్తూనే ఉంటుంది.

ఇకపోతే, పూర్తి దృశ్య మాధ్యమంగల చిత్ర, ఛాయాచిత్ర, శిల్ప కళలలో ఈ నగ్నత అన్నది ఓ సౌందర్య సృష్టి అంశము. అది ఆయా కళలలో ఒక శాఖాంశము. ఈ దృశ్య కళల శాఖలో నగ్నత యొక్క సౌందర్యము చాలా సృజనాత్మకంగా రూపొందించ బడుతుంది. ప్రధానంగా ఈ నగ్న రూప సృజనలో అశ్లీలత ఉండదా అంటే; అక్కడే మానవునిలోని దృష్టి కోణంలో నగ్నత - అశ్లీలత అన్నవి విడగొట్టబడుతున్నవి. అసలు ఈ నగ్న సౌందర్య సృష్టిలో అశ్లీలత ప్రతిఫలించని అంశాన్ని దృశ్యకళలు తమ రచనలలో వెలికి తీస్తున్నాయి. ఈ నగ్న సౌందర్య రచనకు ఎన్నుకునే కోణంలోనూ, నగ్న రూపానికి నిర్ధారించిన భంగిమలోనూ అశ్లీలత తొంగిచూడకుండా చాలావరకు జాగ్రత్త పడతాడు ఆ రూప కళాకారుడు. అందులో ఏమాత్రం అశ్లీలత తొంగి చూడకుండా చూస్తాడు. ఓ వేళ పొరబాటున అశ్లీలత ఆ భంగిమలో తొంగి చూస్తుందని అనుమానం కలిగితే దాన్ని సవరించటానికీ, ఆ అశ్లీలత మరుగు పడిపోవటానికి తపనపడి దానిని సజావుగా మలుస్తాడు. ఆ తరువాత కాని రచన ప్రారంభించడు. చిత్ర, ఛాయా చిత్రాలలో సాధారణంగా అశ్లీలత తొంగి చూడకుండా ఉండటానికి అందులోని వెలుగు నీడలను అశ్లీలతకు కాకుండా, నగ్నతలోని సౌందర్యం ప్రకాశవంతమయ్యేలా ఏర్పరుస్తాడు. చిత్రకళలోని న్యూడ్ మోడల్ యొక్క భంగిమనూ, దానిమీద పడే వెలుగు నీడలనూ నగ్నతలోని సౌందర్యం కొరకు కూర్చుకొంటాడు. అప్పుడు ఆ నగ్న సౌందర్యంలోని అశ్లీలత అదృశ్యమై ఆ నగ్న సౌందర్యం కళాస్వాదన రీతిలో దృశ్యమానమౌతుంది. ఇక శిల్పంలో అయితే ఈ నగ్న సౌందర్య సృజనలో ప్రధానంగా శిల్పి ఎన్నుకొనే భంగిమలోనే అశ్లీలత తొంగి చూడకుండా ఎంతో జాగ్రత్త పడతాడు. ఓ వేళ శిల్ప భంగిమలో అశ్లీలత తొంగి చూస్తుందనిపిస్తే, దానిని గుప్త పరచటానికి ఆ భంగిమకూ, ఆ సందర్భానికీ అనుకూలమైన సందర్భ శుద్ధిగల మరో రూపాన్ని అక్కడ సమకూరుస్తాడు. ఇలా దృశ్య కళలైన చిత్రలేఖన, ఛాయాచిత్ర; శిల్పకళా రచనలలో గల నగ్న సౌందర్యం అశ్లీలత అని అనిపించని రీతిలో రూప రచనలు ఈ కళాత్రయంవారు సృజిస్తున్నారు. అసలు నగ్నతే అశ్లీలం అనే భావన కళాదృష్టిలో అభావ్యమేమోననిపిస్తుంది. ఈ నగ్న రచనలలో కళానగ్నత మాత్రమే ఉంటుంది. ద్రష్టలు కూడా రసజ్ఞదృష్టి కలవారు కావాలి గానీ రసిక దృష్టి కలవారు కాకూడదు అని కళా సౌందర్యం ఏనాటినుంచో మనతో అంటూనే ఉన్నది.

★ ★ ★

ఇక్కడ ఒక ప్రశ్న తలెత్తుతుంది. చిత్రకళ, ఛాయా చిత్రకళ, శిల్ప కళలలో ఈ నగ్న సౌందర్యతకు ఆయా కళాకారులు స్త్రీలనే ఎందుకు ఎన్నుకుంటారు అన్నది ప్రశ్న. ఈ ప్రశ్నకు జవాబు కాదు గానీ; అసలు కారణాలను వెదకటం ప్రారంభిస్తే కొన్ని అంశాలు మనకు దొరకుతాయేమోననిపిస్తుంది.

ఈ మానవ సమాజంలో పురుషాధిఖ్య సమాజం ఏర్పడినప్పటి నుండి కళా జగత్తులో స్త్రీ సౌందర్యం విషయ వస్తువుగా అయిందేమోననిపిస్తుంది. ఇంకాస్త నింపాదిగా పరిశీలిస్తే, స్త్రీ శరీర సౌందర్యమే కాకుండా, పురుష దేహ సౌందర్యాన్ని కూడా సుందరంగా తమ కళాకృతులలో పొదుగుకున్నారు ఈ రూప కళాకారులు. ఇందుకు గ్రీకు శిల్పాలలో పురుష శరీర సౌందర్యాన్ని బాగా వెలికి తీసి కళా సృజన చేశారు. అన్ని దేశాలవారు పురుష దేహ సౌందర్యాన్ని కూడా వృద్ధి పరచక పోలేదు తమ కళాకృతులలో. భారత దేశంలో దేవాలయ ప్రతిమలలో పురుషసౌందర్యం బాగా వృద్ధి పరచబడినది.

ఇంకాస్త ఆలోచించి స్త్రీ, పురుష దేహ సౌందర్యాలను పరిశీలిస్తే; పురుష దేహంలో మెలికలు తిరిగిన కండరాలు వాటి అందచందాలు సౌందర్యవంతం. స్త్రీ శరీర సౌందర్యంలో సుకుమారమూ సున్నితత్వము ప్రధానము, అవి సౌందర్య వంతములు. అంతేకాదు ఈ రెండు దేహ సౌందర్యాలలోనూ, శరీరాలూ అందలి అంగ ప్రత్యంగాలు సమతూకంలో సమభారాలను కలిగి ఉండాలి, అది ప్రధానం రూప సౌందర్యానికి. అసలు స్త్రీ, పురుష శరీరాలను పరిశీలిస్తే, శరీర సౌందర్యాన్ని వెలికి తీయటానికి పురుష శరీరం కన్నా స్త్రీ శరీరమే అనువుగా ఉంటుంది అని అనిపిస్తుంది. ఎందుకంటే, స్త్రీ పురుష శరీరాల నగ్నతలలో పురుష శరీర నగ్నతలో అశ్లీలత, స్త్రీ శరీర నగ్నత కన్నా ఎక్కువగా ఉంటుంది. కారణం పురుష శరీరంలోని అశ్లీలత బహిర్ముఖంగా ఉంటుంది. స్త్రీ శరీరంలోని అశ్లీలత అంతర్ముఖంగా ఉంటుంది. అందుకని ఏ భంగిమల్లో నన్నా స్త్రీ శరీరంలోని అశ్లీలత శరీర సౌందర్య రచనకు అడ్డురాదు. స్త్రీ శరీరం కన్నా పురుష శరీరంలో ఆ అశ్లీలతను కప్పిపుచ్చటానికి ఎంతో శ్రమపడాలి. అందుకు పురుష శరీరంలో సౌలభ్యం కూడా తక్కువ. పైగా పురుష నగ్నతలో కన్నా స్త్రీ నగ్నతలో శరీర రూపధార, శరీర భారాల సామరస్యం అధికంగా ఉంటుంది.

ఈ ప్రధాన అంశమే కాకుండా, మరో అంశము కూడా స్త్రీ నగ్న రూప సౌందర్య విషయములో ఉన్నది. స్త్రీ నగ్న సౌందర్య రూపంలో స్తనభారం పిరుదుల భారం కాస్త సమతూకంగా ఉంటుంది. దాని వలన నగ్న సౌందర్యతలో ఓ సమతుల్య సౌందర్యం శరీరం నుండి వ్యక్తమై ప్రకాశిస్తూ ఉంటుంది. దానిని వెలికి తీయటానికి ఎన్నో సుందరమైన భంగిమల కల్పనకు ఎంతో అవకాశం అనువూ ఉంటుంది. ఈ అనువువలన పురుష నగ్న సౌందర్యం కన్నా స్త్రీ నగ్న సౌందర్యం రూప కళలలో ప్రాధాన్యత వహించిందేమోననిపిస్తుంది.

రూప కళల సృజనలో ఎన్నో అంశాలు ఉన్నాయి. వాటిలో ఈ నగ్న సౌందర్యం కూడా ఒకటి. ఆ కళల్లో నగ్న సౌందర్య రచన కూడా ఓ శాఖ.

సాహిత్యంలో ఛందస్సు అన్నది రమణీయ రహితంగా ఉంటుంది. ఎందుకంటే అది లక్షణ శాస్త్రం కాబట్టి. అయినా దానిని సుందరంగా పద్యాలలో రమణీయంగా చెప్పారు సులక్షణ సారగ్రంథకర్త. అలానే రూప కళలకు మానవదేహ సంబంధమైన శాస్త్రం అనాటమి. ఆ రూప ఛందో శాస్త్రాన్ని రూప కళాకారులు ఓ వ్యాకరణంగా అధ్యయనం చేస్తారూ, సాధన చేస్తారు. రూపకళా విద్యార్థులకు అది ఒక సాధనా పాఠ్యాంశము. సాహిత్యంలో వ్యాకరణ ఛందోశాస్త్రాలవలె అది పొడిగా రుచి లేనిదిగా ఉంటుంది. వానికన్నా అలంకార శాస్త్రాలలో మీమాంస ఉన్నా అందులో కొంత రుచి ఉన్నది. కానీ వ్యాకరణం ఛందో శాస్త్రాలలో ఆ రుచి లేదు. అలాంటిదే రూప కళల్లోని మానవ దేహ రూప శాస్త్రం అయిన అనాటమీ అన్నది. అలాంటి ఎడారిలాంటి శాస్త్రాన్ని రూప కళలు తమ ఒడిలోకి తీసుకొని రసాత్మకంగా మలచి తన రూప రచనా శాఖలలో ఓ సుందరమైన శాఖగా మలచి దానిని ఎంతో ప్రధానమైన శాఖగా రూప కళలు తన హృదయానికి హత్తుకొని తమ స్తనాన్నిచ్చి పెంచి పోషించాయి. అందుకనే రూపకళలు అయిన చిత్రలేఖన కళ, ఛాయా చిత్రకళ, శిల్పకళలు మానవ నగ్నతలో కళానగ్నతను అనునయంగా అన్వయించాయి. సాహిత్య పఠితలకు రసజ్ఞత ఎంత అవసరమో రూప కళా జగత్తులో రూపకళాద్రష్టలకు రూప సౌందర్య రసజ్ఞత అంతే అవసరము.

★ ★ ★

రస జగత్తులోని రూపకళల సౌందర్య లహరిలో నగ్నత ఒక చంద్రకాంతి. అందులో ఎన్నో వయ్యారాలు, వంపు సొంపులు మనోహరంగా ఉన్నాయి. ఆ సౌందర్యం ఓ విశిష్టమైన రమణీయానుభూతిని కలిగిస్తుంది. రూపకళలు రసజగత్తులో మానవ శరీర సౌందర్యం, మిగిలిన శాఖలలోని అంశాల రూపాలు ఎలాంటివో అలాంటివే రూపకళల సృజనలోని నగ్నదేహ రూపాలు. సుందర వస్తు రూపాలుగానే ఆస్వాదించాలిగానీ సుఖమయ రూపాలుగా ఆస్వాదించరాదు. అది రసజ్ఞతకాదు. రూప కళా జగత్తులో అన్ని దేశాలలోనూ, అన్ని కళా సంస్కృతులలోనూ, అన్ని కాలాల్లోనూ ఈ మానవ దేహ రూప సౌందర్యం సృజింపబడుతూనే ఉన్నది. మానవునికి తన జాతిమీద తనకు మమత ఉన్నట్లు, ఆ మానవునికి తన దేహ సౌందర్యం మీద కూడా ఎంతో మక్కువా మమతా ఉన్నాయి. అందుకనే తన సృజన కళాస్రవంతిలో తన నగ్న సౌందర్యాన్నీ తనకుగా తాను సృజించుకొని మురిసిపోతున్నాడు ఈనాటికీ.

ఇది ఒక సుందర ఆత్మ కథలాంటి తన రూప రచన. రస జగత్తులో .....

నగ్నతలో అశ్లీలత ఓ అమవాశ్య.

నగ్నతలో కళాదృష్టి ఓ పరిపూర్ణ చంద్రోదయము.

# కన్యాశుల్కము

## 19వ శతాబ్ది ఆధునిక భారతీయ నాటకములు

డా॥ యు. ఏ. నరసింహమూర్తి

పందొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్థము భారతీయ సాహిత్యంలో ఆధునికతా వికసనానికి నాందీవాచకం పలికింది. నాటకాలకు సంబంధించి 1850 నుండి పార్శీ నాటకరంగం ముందంజ వేసింది. పురాణేతిహాసాలు, వీరగాథలు వస్తువు లయ్యాయి. పార్శీ నాటక సమాజాలు రచయితలను గుత్తకు కొనేవి. రచయిత పేరు కంటె నాటకానికే వ్యాప్తి ఉండేది. అవి హిందూస్తానీ నాటకాలు. ''నాటకంలో నా చేత వేషం కట్టించి పెద్ద చాంతాళ్లాంటి హిందూస్తానీ ముక్కలూ, సంస్కృతం ముక్కలూ అర్థం తెలియకుండా భట్టీయం వేయించడానికి మీకు ఓపికుంది గానీ నాకు నా(శ్రో)జులకో శ్లోకం చెప్పడానికి శ్రద్ధ లేదుగదా!'' అంటాడు మహేశం కరటకశాస్త్రితో. ఈ మాటలు పార్శీ నాటకాల వ్యాప్తిని గూర్చి చెప్తాయి. ఉద్వేగ భరితమైన నటన, హంగామా నిండిన సంగీతం, అవధులు మీరిన భావ ప్రకటన, జీవన వాస్తవికతను మించిపోయే సంచలనాత్మకమైన గతులతో నడుస్తుందా నాటకం. పానుగంటివారి సారంగధర నాటక విమర్శన సంబంధమైన సాక్షివ్యాసాన్ని చదివితే ఇప్పటి వారికి కూడా ఆ నాటకాల్లోని ముతకతనం, ముదురుతనం తెలుస్తుంది. ఆ ముతకతనానికి, మెరమెచ్చు ధోరణికి వ్యతిరేకంగా ఆధునిక భారతీయ నాటకం అవతరించింది.

**"The history of Indian drama is a history of tensions as well as reconciliations among the three forces, Sanskritic, Western and indigenous folk traditions"[1]** అన్న శిశిర్‌కుమార్‌దాస్ మాటల్ని బట్టి భారతీయ నాటకం సంస్కృత నాటకం - పాశ్చాత్య నాటకం - జానపద నాటకం అనే మూడు ముక్కలాటలో బొమ్మా బొరుసూగా తిరుగుళ్లు పడినట్లు అనిపిస్తుంది. కాని పార్శీ నాటకాల జోరు నరికడుతూ ముందుగా షేక్స్పియరు నాటకాల ప్రభావంతోనూ, ఆ తర్వాత మోలియర్ వంటి నాటక కర్తల ప్రభావంతోను, ఆ తర్వాత చెకోవ్- షా - ఇబ్సన్ వంటి నాటక కర్తల ప్రభావంతోను ఆధునిక భారతీయ నాటకం వికసించడం ప్రారంభించింది. తమిళ - మళయాళ నాటక కర్తలు క్రమంగా జానపద - సంస్కృత నాటక సంప్రదాయాల ప్రభావం నుండి బయట పడడానికి ఎక్కువ కాలం పట్టింది. సంస్కృత నాటకాల్ని అనుకరించే నాటక కర్తలను అపహాస్యం చేస్తూ రామకురూప్ 1894లో 'చక్కి శంకరన్' అనేనాటకాన్ని రాసేడు. అయినా 1909లో గాని ఆధునిక మళయాళ నాటకం ఆవిర్భవించలేదు.

సంస్కృత నాటక లక్షణాలను ధిక్కరిస్తూ నాటక నిర్మాణం చేయడానికి పూనుకున్న వారిలో మైకేల్ మధుసూదన దత్తా ప్రముఖుడు. ఆయన తన శర్మిష్ఠ నాటకానికి పీఠిక రాస్తూ **"I am writing for that portion of my countrymen who think as I think whose minds have been more or less inbred with western ideas, and modes of thinking, and that is my intention to throw off the fetters forged for us by a servile admiration for**

---

డా॥ యు. ఏ. నరసింహమూర్తి, విజయనగరం, మహారాజా కళాశాలలో
తెలుగు శాఖాధ్యక్షులుగా పని చేస్తున్నారు.

everything Sanskrit." అని ప్రకటించడంలో ఆయన ఆధునిక దృక్పథం తెలుస్తుంది. మైకేల్ మధుసూదనదత్త బెంగాలీలో 'ఎ కైకి బలెసభ్యత', 'బుడ శాలికేర్ ఘాదెరో' అనే రెండు ప్రహసనాలు రాసేడు. ఇందులో మొదటిదాన్ని "Is this what is called culture" అన్న పేరుతో తానే ఇంగ్లీషులోకి అనువదించేడు. బెంగాలీ సాహిత్య చరిత్రను రాసిన సుకుమార్ సేన్ **"They are among the best farces in Bengali and have influenced almost all the subsequent productions of the type"**[2] అని పేర్కొన్నాడు. ఒక్క బెంగాలీలోనే కాదు, ఆధునిక భారతీయ నాటక ఆరంభదశలోనే భారతీయ నాటకకారుల దృష్టి హాస్యం మీద, ప్రహసనాలమీద ప్రసరించింది. దాని ప్రాబల్యం ఎంతటిదో తెలుసుకోవడానికి ఒక ఉదాహరణ చాలు. ప్రముఖ బెంగాలీ నాటకకారుడు దీనబంధుమిత్ర 1860లో 'నీల్ దర్పణ్' అనే నాటకాన్ని రాసేడు. నీలిమందు తోటల్లో పనిచేసే కార్మికుల జీవనపోరాటం ఆ నాటక వస్తువు. అటువంటి సమకాలీన జన జీవన వృత్తం భారతీయ నాటకానికి సరికొత్తది. నాటకాన్ని నిరసన మార్గంగా, ఉత్తేజికశక్తిగా మలిచిన తొలి నాటకకర్తగా దీనబంధుమిత్రకు గొప్ప గుర్తింపు లభించింది. అయినా 1866 నాటికి మిత్ర హాస్య రచనలకు, ప్రహసన మార్గానికి మరలక తప్పలేదు. దేశీయతాముద్రపై మోజు కల మిత్ర రెస్టొరేషన్ కామెడీ ప్రభావానికి, మోలియర్ ప్రభావానికి లోను కాక తప్పలేదు. అది సమకాలీనమైన ఆలోచనాధోరణి. ఈ భావధార బెంగాల్‌లోనే కాదు, దేశమంతటా వ్యాపించింది. ''మొన్న బంగాళీవాడు యీ ఊళ్లో లెక్చరిచ్చినప్పుడు ఒక్కడికైనా నోరు పెగిలిందీ?'', ''యిదే బంగాళీ కుఱ్ఱవాడవుతే యేం జేస్తాడో తెలుసా? తాత యేది తండ్రి యేది కఱ్ఱ పట్టుకుని చమ్డాలెక్క గొడతాడు'', ''నిన్ను సురేంద్రనాథ బెనర్జీ అంత గొప్పవాణ్ణి చేస్తాను'' అన్న గిరీశం మాటలన్నీ గురజాడ ఆలోచనల్లో ఎవరెవరున్నారో చెప్తాయి. ఆ రోజుల్లో సురేంద్రనాథ బెనర్జీ విజయనగరం ఆనంద గజపతి మహారాజు ధన సహాయాన్ని పొంది, ఆయనను గూర్చి తన గ్రంథంలో మూడు పుటలు రాసేరు. శంభుచంద్ర ముఖర్జీతో గురజాడకున్న సంబంధం స్పష్టమైనదే. ఇంకా కొందరు బెంగాలీ రచయితలతో గురజాడకు ప్రత్యక్షపరోక్షసంబంధాలున్నాయి. ఆయన ఆధునిక బెంగాలీ సాహిత్యకారుల కదలికల నన్నింటినీ ఆకళించుకున్నాడు. అందుకే సంస్కృత నాటక మర్యాదల నన్నింటినీ ఊచముట్టుగా తిరస్కరించి 'కన్యాశుల్కం' నాటకాన్ని రాసేరు. ఆ సంగతి కొంతలో కొంత తెలిసి కూడా కొందరు తెలుగు విమర్శకులు ఓ చూపు చూసి సంస్కృత నాటక లక్షణాల మరుగున కన్యాశుల్కానికి వంకలు పెట్టాలని చూస్తున్నారు. ఇటువంటి ప్రయత్నాన్నే క్షేమేంద్రుడు ''హాస్యాయై వోపజాయతే'' అన్నాడు. వారి సంగతి అలా వదిలేద్దాం.

కన్యాశుల్కం మీద అభిమానంతో దానిని ఆకాశానికెత్తిన వారున్నారు. అలాంటివారిలో శ్రీశ్రీ ఒకరు. ''మనదేశ భాషలన్నింటిలోనూ, పూర్తిగా వచనంతో, అందులోను పాత్రోచితమైన వ్యావహారిక శైలిలో మొట్టమొదటి సారిగా నాటకం రాసింది గురజాడ అప్పారావుగారనే అనుకుంటాను. సాంఘిక వాస్తవికతను దర్పణంలోవలె యథాతథంగా ప్రతిబింబించిన కళాఖండం మన భాషలోనే కాదు మరే ఇతర భారతీయ భాషల్లోనైనా మొదటిదీ ఆఖరిదీ కన్యాశుల్కమే అనుకుంటాను''[3]. మనం అనుకోగానే సరిపోతుందా? ఋజువు చేయగలగాలి.

''ప్రపంచపు నూరు పుస్తకాలలో కన్యాశుల్కం ఒకటి''[4]. ఈ మాట తెలుగువారు కాక ఇతర ప్రాంతీయ భాషలవారో, ప్రపంచ భాషలవారో అంటే తృప్తిగా ఉంటుంది.

''సాహిత్యంలో వాస్తవికతను ఇంత సమగ్రంగా ప్రదర్శించిన నాటకం ఈనాటి మన దేశంలో లేనే లేదు. ఇతర దేశాలలో చాలా తక్కువగా ఉన్నాయి''[5].

''నేను చదివినంత మట్టుకు విశ్వసాహిత్యంలో మధురవాణితో పోల్చదగిన పాత్ర మరొకటి లేదు''[6].

కన్యాశుల్కాన్ని అభిమానించే వారి వీరావేశాన్ని చెప్పడానికి శ్రీశ్రీగారి ఈ వాక్యాల్ని పేర్కొంటే చాలు మిగిలిన వారందరినీ చెప్పినట్టే కాగలదు. కాదు పోదు అంటే గురజాడను భారతీయ రచయితగా, ఇతర ప్రాంతాల రచయితలతో పోల్చిన ఇంకొక వాక్యాన్ని మీముందు ఉంచుతాను. ''ప్రతి యుగానికీ ఒక టాగోర్ పుడతాడు. కానీ ఎన్నో యుగాలకు గానీ ఒక గురజాడ లభించడు''[7]. కన్యాశుల్కానికి సంబంధించిన దూషణ భూషణలను యధార్థస్ఫూర్తితో గ్రహించడానికి ఆ నాటకాన్ని విడిగా చూస్తే చాలదు. 19వ శతాబ్ది ఉత్తరార్థంలో వివిధ భారతీయ భాషా సాహిత్యాలలో కొనసాగిన ఆధునిక నాటక రచనను అధ్యయనం చెయ్యాలి.

తెలుగు సాహిత్యంలో కంటె ముందుగా బెంగాలీ, అస్సామీ, ఒరియా, మరాఠీ, గుజరాతీ, కన్నడ సాహిత్యాలలో ఆధునిక ధోరణులు, అభ్యుదయ చింతన కాలూనినట్లు కనిపిస్తోంది. ఇంచుమించుగా అప్పుడు దేశమంతటా ఒకే వాతావరణం నెలకొని వుంది. కన్యాశుల్కం అనే దురాచారం ఒక్క విజయనగరం జిల్లాలోని ద్రావిడ బ్రాహ్మణ కుటుంబాలలోనే ఉన్నదన్న దురభిప్రాయం చాలామందికి ఉంది. గురజాడ సమకాలీనతతో బాటు, ప్రాంతీయతకు అధిక ప్రాధాన్యమిచ్చిన కారణంగా తనకు మరీ సన్నిహితంగా ఉన్న కుటుంబాల నుండి వస్తువును స్వీకరించారు. అది చూసి కొందరు, 'చిన్న కాలపు చిన్న బుద్ధులు' ఆయన నియోగి బ్రాహ్మణుడు కాబట్టి ద్రావిడ బ్రాహ్మణ కుటుంబాలలోని దురాచారాన్ని రచ్చకెక్కించాడని ఆడిపోసుకున్నారు. ''ఎల్లలోకము లొక్కయిల్లయి వర్ణభేదము లెల్లకల్లయి' అంటూ రాసినగురజాడకు ఆ సంకుచిత దృష్టి లేదు. కన్యాశుల్కం దేశమంతటా విస్తరించిన సమస్య కూడా గురజాడ పీఠికలోనే ఉంది.[8] అలాగే విధవా వివాహము, వేశ్యావృత్తి నిర్మూలనము, పాశ్చాత్య నాగరకతలోని ఉదార విషయాలను అంగీకరించడం, అర్థరహితమైన పాశ్చాత్య నాగరకతా వ్యామోహాన్ని ఎండగట్టడం, మద్యపానం - జూదం - లంచగొండితనం వంటి వ్యసనాలు అవినీతి దేశంలో పెచ్చు పెరగడం - వాటిపై విమర్శ ఇవన్నీ ఆనాటి దేశవ్యాప్త సమస్యలు, కుల - మత - వర్గ వైషమ్యాలపై కూడా రచయితల దృష్టి ప్రసరించినా స్త్రీల సమస్యలు ప్రధాన స్థానాన్ని ఆక్రమించాయి. ఇతర భాషా సాహిత్యాలలో పై సమస్యలలో కొన్ని గాని, ఒకటి రెండు గాని వస్తువులుగా ఉంటే కన్యాశుల్కం నాటకంలో ఈ సమస్యలన్నీ ఉన్నాయి. అందుకే ఇతర నాటకాల కంటె ఆ నాటకం సమకాలీనతకు అద్దం పట్టింది. అందుకే ఆ నాటకం విస్తరించింది. అందుచే ప్రయోగ కుశలత తగ్గింది.

1860 నాటికి బెంగాలీలో మైకేల్ మధుసూదన దత్ ఒక నూతన సాహిత్య శక్తిగా అవతరించేడు. ఆయన సంస్కృత నాటక మర్యాదల్ని తిరస్కరించడమే కాదు, షేక్స్పియర్ నాటక సంప్రదాయాన్ని

కూడా నెత్తిమీద పెట్టుకోలేదు. వస్తువరణంలో గురజాడ దృష్టి ఆయనకు ముందే కలిగింది.[9] హాస్యం, సజీవ పాత్ర పోషణ, జటిలమైన కొత్త కథా సంవిధానం[10] అన్న గురజాడ మార్గదర్శక సూత్రాలను దత్ ముందే రూపొందించేరు. ఆధునిక భారతీయ నాటకానికి ఒక కొత్త నమూనాను ఆయన అందించేడు. ఆయన సమకాలికులలో దేశంలో ఆయనను మించి ఇంకొకరు ఖ్యాతి సంపాదించలేదు. ''ఇదా మన సభ్యత'' అన్న ఆయన ప్రహసనం ఈ సందర్భంలో స్మరించదగినది. ఈ నాటకం సమకాలీన బెంగాలీ యువత ధోరణికి వాస్తవమైన యథార్థమైన స్థితికి దర్పణం పట్టింది. ఇంగ్లీషు వారి తీరుతెన్నులను, అలవాట్లను అనుకరిస్తూ, ఆధునికత పేరుతో త్రాగుడు, వ్యభిచారం వంటి వ్యసనాలకు బానిసలుగా మారుతున్న యువత నుద్దేశించి దత్ ఈ నాటకాన్ని రాసేడు. సంప్రదాయ వైష్ణవ కుటుంబంలో పుట్టిన నవకుమార్ ఈ నాటకంలో యువతకు ప్రతినిధి. ఇతడు 'జన తరంగిణి' అన్న సంస్థను స్థాపించి సమాజ సంస్కారాన్ని గూర్చి, ఉదారవాదాన్ని గూర్చి సుదీర్ఘమైన ఉపన్యాసాలిస్తూ కనిపిస్తాడు. కాని అతనిది కుహనా సంస్కారం. ఆషాఢభూతిలా ఆ ముసుగు కప్పుకుని నవకుమార్ తాగితందనాలాడుతూ, వేశ్యా సాంగత్యంలో లజ్జాకరమైన జీవితాన్ని గడుపుతూ ఉంటాడు. అర్థరాత్రి అపరాత్రి అన్నభేదం లేకుండా ఇంటికి చేరి ఇంటిల్లిపాదీ చూస్తూ ఉండగా నోటికి వచ్చిన రీతిగా పేలుతూ భార్యను హింసిస్తూ ఉంటాడు. ఇటువంటి యువత నుద్దేశించి దత్ 'ఇదా మన సభ్యత?' అని ప్రశ్నించేడు.

కన్యాశుల్కంలోని గిరీశానికి మూలపురుషుడు ఈ నవకుమార్. ఈ నాటకాన్ని గుర్తించని విమర్శకులు కొందరు గిరీశంలో ఫాల్‌స్టాఫ్‌ని, శకారుణ్ణి చూసేరు. ఫాల్‌స్టాఫ్ ఈ సంస్కృతిలో ఇమిడేవాడు కాడు. గిరీశంలో శకారుడి లక్షణాలు అసలే లేవు. ఇంకా అక్కడక్కడ కొంతవరకు శర్విలకుడి చహరా కనిపిస్తుంది. శర్విలకుడి సంభాషణను కూడా గురజాడ ఒక చోట గిరీశానికి అనువర్తింప జేసేడు. గిరీశం లెక్చర్లు అందరికీ తెలిసినవే. అతని కుహనా సంస్కారమే ఆ పాత్రకు శాశ్వతాకర్షణగా మిగిలింది. ''మూడు గంటలు ఒక్క బిగిని లెక్చర్ యిచ్చేసరికి ప్రొఫెసరు డంగై పోయారు'' అనే ధోరణి నవకుమార్‌లో ఉంది. ''మనవాళ్లు వొట్టి వెధవాయలోయ్'' అంటూ పాశ్చాత్యుల్ని పట్టుకుని పాకులాడే ధోరణి నవకుమార్‌లో ఉంది. ''మీ వాళ్లు బార్బరస్ పీపిల్‌గదా, నన్ను తిన్నగా ట్రీట్ చేస్తారో చెయ్యరో'' లాంటి గిరీశం సంభాషణలకు మూలాలు నవకుమార్ సంభాషణల్లో వెతుక్కోవాలి. పూటకూళ్లమ్మతో యుద్ధం, వెంకుపంతులు గారి కోడలికి లవ్ లెటర్ రాయడం, మధురవాణి సాంగత్యం, చుట్టకాల్చడం - చుట్టమీద లెక్చరివ్వడం గిరీశం వ్యసనపరుడన్న విషయాన్ని చెప్తాయి. గిరీశం ఇంగ్లీషు పరిజ్ఞానం పటిష్ఠంగా కనిపించినా ప్రహసన ప్రాయంగానే ఉంటుంది. ''మన టౌన్లోనే, పెద్ద మీటింగులు చెయ్యాలంటే, డప్పులు బజాయించి, నోటీసులు కట్టి, బజారు కాసి, తోవంట పోయేవాళ్లని ఈడ్చుకొచ్చినా యాభైమంది కారు'' అన్న గిరీశం మాటల్లో - నవకుమార్ స్థాపించిన 'జన తరంగిణి' అనే సంస్థ నిర్వహణలో ఎదురయ్యే అనుభవాలు కనిపిస్తాయి. ''దుర్మార్గుడవైన నీ చేతిలో పడకుండా బుచ్చమ్మను కాపడింది'' అని ఆఖరి ఘట్టంలో సౌజన్యారావు పంతులు గిరీశాన్ని వెల్లడి చేయడం వెనుక నవకుమార్ తన భార్యను బాధించిన తీరు కనిపిస్తుంది.

(ఇంకావుంది)

# మంత్రి మినిస్టర్‌లు ఎలా వచ్చారు?

– డా॥ జానమద్ది హనుమచ్ఛాస్త్రి

మంత్రి, ప్రధాని, సెక్రటరి, మినిస్టర్, సర్కార్, దివాన్, సచివ మొదలగు పదాలు పల్లె వాసులకు కూడా వాడుక పదాలైనాయి. 'మంత్రి' పదం సంస్కృత భాషలోని 'మంత్ర' ధాతుజన్యమని నిరుక్తకారుల అభిప్రాయం. మంత్రి పదం మనసుకు సంబంధించింది. ఆలోచించువాడు అని అర్థం. తనలో తాను ఆలోచించుకొనువాడు, ఇతరులకు తెలియజేసే వాడూ మంత్రే. రాజులను ఆలోచింప చేసేవాడు మంత్రి. మంత్రాన్ని మనసులోనే రహస్యంగా మననం చేసినట్లే, మంత్రికూడా రహస్యంగా రాజుగారి చెవిలో వేస్తాడు. అదే మంత్రాంగం. వేదాల్లో మంత్రిని 'వాక్చతురుడు' అన్న అర్థంలో చూస్తాం.

మంత్రి పదానికి సమానంగా మనం 'మినిస్టర్' అనే ఇంగ్లీష్ పదాన్ని వాడుతున్నాం. ఈ ఇంగ్లీష్ మినిస్టర్ 'ల్యాటిన్ భాషలోని 'మిని' (**MINI** – చిన్న) అన్న పదంలో వున్నదని తెలుసుకొన్నపుడు, వారు కొంత బాధపడవచ్చు. 'మినిస్టర్' అంటే (**Ministering to the needs - give helper service to**) సేవకుడు అన్న అర్థం కూడా వుంది. చిన్న స్థాయి క్రైస్తవ ఫాదరీ (**Christian Priest or Clergyman**) అంటారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ఈనాడు మంత్రులు, మేము ప్రజాసేవకులం అంటూ ఎన్నికల్లో ఓట్లకోసం పడేపాట్లు చూచినపుడు 'మినిస్టర్' అన్న అర్థం సరిగా అతుక్కొంటుంది. బ్రిటన్, అమెరికా దేశాల్లో వివిధ శాఖల మంత్రులను 'సెక్రటరి' అంటారు. మనం 'సెక్రటరి' ని కార్యదర్శి అంటాం. 'సెక్రటరి' పదం ల్యాటిన్ భాషలోని (**Sece Mere**) (విభజించు, రహస్యంగా వుంచు) పదానికి సమానార్థం.

'మంత్రి' ని సచివుడు అనికూడా వ్యవహరిస్తారు. సచ్ ధాతు జన్యం ఈ పదం. వేదాల్లో ఈపదానికి సహాయపడు, కలిసి వుండు, వెంబడించు మున్నగు అర్థాలున్నాయి. మన 'మంత్రి' మలేషియాకు వెళ్లి మలయా భాషలో మండరన్(**Mandarin**) గా మారాడు. లోగడ 'మంత్రి' పదానికి పర్యాయ పదంగా మరో పదం 'అమాత్య' ఈ పదం వేదకాలంనాటిది. 'అమా' అనగా సమీపంలో, ఇంటిలో అని అర్థం 'అమాత్య' పదానికి 'సహచరుడు', 'ఆంతరంగిక మిత్రుడు' అన్న అర్థాలున్నాయి.

ముస్లిమ్ రాజుల కాలంలో వజీర్, దివాన్‌పదాలు వాడుకలోకి వచ్చాయి. దివాన్‌పదం కొన్ని హిందూ సంస్థానాల్లో కూడా వాడుకలోకి వచ్చాయి. మైసూర్ సంస్థానంలో ముఖ్యమంత్రిని దివాన్ అనేవారు. దివాన్ పూర్ణయ్య, దివాన్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య.

వజీర్ పదం అరబిక్ భాషకు చెందిన, 'వజాహ' (మోయు, సాగించు) ధాతు జన్యం. ఈ పదం మూలార్థం హమాల్, లేదా సామానులు మోయువాడు. రాజ్యపాలనా భారాన్ని మోసేవాడు కాన, మంత్రి 'వజీర్' అయ్యాడు 'వజీర్ - ఎ - ఆజామ్' (ముఖ్యమంత్రి) అయ్యాడు. సంస్కృత భాషలో ధురీణ, ధుర్య అన్నా బరువు మోసేవాడు అని అర్థం. 'ధుర' అంటే బరువు.

---

డా॥ జానమద్ది హనుమచ్ఛాస్త్రి, కడప, 'అక్షరరస్మి' పత్రపత్రిక ఎడిటర్, మరియు సి.పి. బ్రౌన్ మెమోరియల్ ట్రస్టు లైబ్రరీ సెక్రటరీగా పని చేయుచున్నారు.

దీవాన్ లేదా 'దివాణం' ల మూలం పారసీ భాషలో వుంది తర్వాత అరబిక్ భాషకు వెళ్ళింది. దీవాన్ అంటే - రిజిస్టర్ చేయటం, దాఖలాపత్రం. ప్రభుత్వ పత్రాలు చాల వరకు ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి వుంటాయి. కాన ఆ శాఖ ప్రధాన కార్యలయం 'దీవాన్' అయింది. 'దివాణము' నకు కొలువుకూటము, దేవాయణము అను పర్యాయ పదాలున్నాయి. 'గజల్' కవితా సంపుటాన్ని 'దీవాన్' అంటారు. ప్రభుత్వంలోని ప్రధానకార్యాలయాన్ని 'దీవాన్' అనేవారు. మొఘల్‌చక్రవర్తులు, దీవానేఖాస్ (ఆంతరంగిక సభా మందిరం), దీవానే ఆమ్ (సార్వజనిక సభామందిరం) అనేవారు. సందర్శనం కోసం వచ్చే వారిని కలుసుకొనే మందిర భాగాన్ని 'దీవాన్ ఖానా' అనేవారు. ఉత్తర భారతంలో ఈ నాటికీ పెద్ద ధనికుల, భూస్వాముల భవనాల్లో 'దీవాన్‌ఖానా' లున్నాయి.

మంత్రి మండలిని ఇంగ్లీష్‌లో కేబినట్ అంటారు ఫ్రెంచి భాషలోని **(Cabane)** నుండి ఈ పదం పుట్టింది. కేబినెటో అంటే చిన్న గది. గుడిసె, కొయ్య పరికరం అన్న అర్థాలున్నాయి. రహస్య సమాలోచనలు జరుపుకొనే చిన్న సమావేశ మందిరం 'కేబినెట్' అయింది. కొన్ని పదాలు కాలానుగుణంగా గౌరవా గౌరవాలను ధిక్కరించి సమాజంలో చలామణి అవుతాయి.

(పా. వెం. ఆచార్యగారి 'పదార్థ చింతామణి' సౌజన్యంతో)

---

*(Continuation from Page No. 278)*

9. When your friends quarrel, you quietly slip away from the group
10. However much you may try, you cannot give up on your bad habits
11. Whenever your have to study for an exam, you stay away from all your friends
12. You switch off the TV when the news of floods, earth quakes etc. come on the screen
13. When two of your friends disagree, you ask them to go fifty-fifty so that you are fair to both
14. You believe that no person has the final answer but everyone has a piece to contribute
15. You do not try to reconcile your companions who have enemity with each other
16. Whenever you don't know what do, you go to sleep
17. You avoid quarrelsome people as they make life miserable
18. You always see to your teachers' needs so that they give you good marks in your exam
19. When you are not invited to a party by your friends, you call and ask why, rather than get angry
20. You will rather tell a lie than lose your friends
21. You cry whenever you are confused
22. Whenever you take part in a competitive game you see that you win at any cost
23. Whenever your companions speak ill of you, you only smile
24. You settle a quarrel by telling that one is right and that the other is also right
25. You like to discuss disagreements openly and face to face

**BASUNDHARA GHOSH,**
Coordinator, Carmel High School



## రోజారమణి

రోజారమణి అంటే చేతిలో రోజాపువ్వు ఉన్న అందాలభామ. ఈమె పందొమ్మిది ఏళ్ళ చార్లెట్ లూయిా బర్క్‌హార్ట్, ఈమె తల్లి ఈమెను సార్జెంట్ కిచ్చి పెళ్ళి చేయాలనుకొంది. సార్జెంట్‌కు కూడ ఆమె అంటే మహా ఆకాంక్షే, కాని అది ఏ ఫలితానికి దారి తీయలేదు. “ఇంతకంటె ఆశించదగింది ఏమీ లేదన్నంతగా ఈ చిత్రం ఉంది” అని దీనిని ప్రశంసించారు.

MISIMI/మిసిమిRNI Regd.No.45042/90 Telugu Monthly, Hyderabad-500 020. Postal Regd. No.H/SD/1



**బ్లెసింగ్‌టన్ జమీందారిణి**

ఈ చిత్రాన్ని చిత్రించినవారు సర్ థామస్ లారెన్స్ (1769-1830)
లారెన్స్‌కు నాటి రాణి చిత్రాన్ని చిత్రించడంతో మంచి పేరు వచ్చింది.